


**స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం**

కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.

సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...

**శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి**

శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్

A/c No. 30178925930, IFSC No. SBIN0010105

మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



SINCE: 1984

**చైతన్య కాలేజ్**

Cell: 93908 22625

ONE SITTING (For Discontinued)

B.Tech, M.Tech, Diploma
M.B.A, M.C.A, M.Sc, M.A.
B.A, B.Com, B.Sc, B.B.A,
U.G.C. Recog. Universities
10th & Inter TOSS / APOSS / NIOS



డైరెక్టర్: బి.వి. త్రినాథ్ M.A, M.Ed, M.Phil, L.L.B



| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 115 | ది. 6-8-2026 | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 115 | Date : 6-8-2026 | Thursday | Pages : 8 | Rs.1/- |


## యువత హింస వైపు వెళ్లకుండా సమన్వయం వహించండి

● విద్యార్థుల నిరసనలపై అధికారులకు సుప్రీంకోర్టు సూచన





**న్యూఢిల్లీ, ఆగష్టు 5 (వార్తాప్రభ) :** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ సీజేపీ (కాక్రోచ్ జనతా పార్టీ) నిరసనలకు సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆందోళనల్లో పాల్గొంటున్న యువ విద్యార్థి నిరసనకారుల పట్ల అధికారులు సంయమనం పాటించాలని, అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. హింసను అదుపు చేయడానికి పోలీసు బలగాలు కూడా తీవ్రమైన ప్రతిస్పందనలు ఇస్తే పరిస్థితి మరింత దిగజారుతుందని హెచ్చరించారు. ఢిల్లీతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల్లో సీజేపీ నిర్వహించిన నిరసనల్లో యువకులు తీవ్ర అలజడి సృష్టించారని, రాళ్లదాడి, హింసకు పాల్పడ్డారని, జరిగిన నష్టానికి ఆ సంస్థనే బాధ్యులను చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను విచారిస్తూ సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ పిటిషన్‌ను ఢిల్లీ సహా ఇతర రాష్ట్రాల్లో విద్యార్థి ఆందోళనలపై దాఖలైన మిగిలిన పిటిషన్లతో సుప్రీంకోర్టు జతచేసింది. ప్రజాస్వామ్యంలో శాంతియుత ప్రదర్శనల సమయంలో భద్రతా దళాలు సహనంతో ఉండాలని, యువత హింస వైపు మళ్లకుండా అధికారులు చూసుకోవాలని సీజేఐ పేర్కొన్నారు. యువత ఏం చెప్తున్నారు, ఎందుకు ఆందోళన చేస్తున్నారో ఓపికగా వినడమే అన్నింటికంటే శక్తివంతమైన పరిష్కారమని ఆయన వ్యాఖ్యానించారు. అయితే, పరిస్థితులను చక్కదిద్దే విషయంలో శాంతిభద్రతల సంస్థల విచక్షణపై కోర్టు విశ్వాసం వ్యక్తం చేసింది. ఏ పరిస్థితిని ఎలా ఎదుర్కోవాలో అధికారులకు బాగా తెలుసని, కేంద్ర ప్రభుత్వం, సంబంధిత వర్గాల వైఖరిని పరిశీలించిన తర్వాత తదుపరి విచారణలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. జంతర్ మంతర్ వద్ద సీజేపీ చేపట్టిన నిరసనలు బీహార్, పశ్చిమ బెంగాల్, రాజస్థాన్ వంటి రాష్ట్రాలకు పాకి ఉద్రిక్తతలకు దారితీశాయి. జులై 20న ఢిల్లీలో జరిగిన ఆందోళనల్లో రాళ్లదాడి, లాఠీఛార్జ్, వాటర్ క్యానన్లు, పిస్టల్స్, పెల్లెట్ తుపాకుల వినియోగం వల్ల విద్యార్థులు, పోలీసులు గాయపడ్డారు. ఈ నేపథ్యంలోనే యువత ఆవేదనను ఆలకించాలని సీజేఐ సూచించారు.

## ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా వీఈఆర్ అభివృద్ధి

### విశాఖ ఎకనమిక్ రీజియన్ అభివృద్ధి ప్రణాళికల సమీక్షలో సీఎం చంద్రబాబు

● వీఈఆర్ ప్లానింగ్ కోసం ఆంధ్రా యూనివర్శిటీ సేవలు ● విశాఖ ఎకనామిక్ రీజియన్ సమగ్రాభివృద్ధికి మైక్రో ప్లానింగ్ ● ఈస్ట్-వెస్ట్ కనెక్టివిటీపై దృష్టి సారించడం ద్వారా విశాఖ ప్రాంత అభివృద్ధి



**అమరావతి,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** విశాఖ ఎకనమిక్ రీజియన్ సమగ్రాభివృద్ధికి సూక్ష్మ స్థాయి ప్రణాళికలను రూపొందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ రీజియన్ పరిధిలోని అన్ని ప్రాంతాలను, అన్ని రంగాలను పరిగణనలోకి తీసుకుంటూ పూర్తి స్థాయి అభివృద్ధి ప్రణాళిక చేయాలని సూచించారు. బుధవారం క్యాంప్ కార్యాలయంలో విశాఖ ఎకనమిక్ రీజియన్-వీఈఆర్ అభివృద్ధి ప్రణాళికలపై సీఎం సమీక్షించారు. విశాఖ రీజియన్ పరిధిలో కొత్త ప్రాజెక్టులు..జ= రీ-క్లాసిఫికేషన్, వైజాగ్ బే సిటీ, బే-సిటీ అథారిటీ ఏర్పాటు వంటి అంశాలపై సీఎం సమీక్షించారు. వీఈఆర్ పరిధిలో మొత్తంగా రూ. 9.50 లక్షల కోట్ల వరకు పెట్టుబడులు వచ్చేందుకు అవకాశం ఉందని అధికారులు వివరించారు. ప్రైవేట్ రంగం నుంచి రూ. 5.30 లక్షల కోట్ల పెట్టుబడులు, అలాగే రూ. 3.50-4 లక్షల కోట్ల మేర ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం ఖర్చు చేయాల్సి వస్తుందని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికే గూగుల్ ఏఐ డేటా సెంటర్, ఆర్సెల్లార్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ వంటివి విశాఖ, ఉత్తరాంధ్ర కేంద్రంగా వచ్చిన అంశాన్ని అధికారులు ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఇప్పటికే విశాఖలో ఐటీ, డేటా సెంటర్ల సహా వివిధ రంగాలకు చెందిన ఎకో సిస్టం ఏర్పాటైందని..దీనికి అనుగుణంగా వీఈఆర్ డెవలప్మెంట్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామని...బేసిటీ ప్రాజెక్టును యాంకర్ ప్రాజెక్టుగా అభివృద్ధి చేపట్టేలా ప్రణాళికలను సిద్ధం చేసినట్టు అధికారులు సీఎం చంద్రబాబుకు తెలిపారు.

**సీఆర్ జెడ్ నిబంధనలకు అనుగుణంగా వీఈఆర్ ప్రాజెక్ట్..** ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.."వీఈఆర్ సమగ్రాభివృద్ధికి సూక్ష్మ స్థాయి ప్రణాళికలను రూపొందించాలి. శ్రీకాకుళం జిల్లాలోని మూల పేట పోర్టు మొదలుకుని... రాజమహేంద్రవరంలోని అఖండ గోదావరి ప్రాజెక్ట్ వరకూ ప్రతి ప్రాంతం.. ప్రతి టూరిజం స్పాట్, ప్రతి రంగాన్ని అభివృద్ధి చేసేలా... పెట్టుబడులు వచ్చేలా చేయడంతోపాటు... అవసరమైన మేరకు ఎక్స్‌పీరియన్స్ జోన్లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలి. వివిధ ప్రాజెక్టులను అనుసంధానిస్తూ వీఈఆర్ ప్రగతి సాగేలా చూడాలి. వీఈఆర్ ప్రాజెక్టులో వైజాగ్ బే సిటీది కీలకపాత్ర. ఈ ప్రాజెక్ట్ ద్వారా రీజియన్ పరిధిలో పెద్ద ఎత్తున పట్టణాభివృద్ధి పనులు జరగాలి. ఇందుకు వివిధ పథకాల నిధులను కన్వెర్జెన్స్ చేసి ఈ ప్రాజెక్టు కోసం వినియోగించాలి. అలాగే కేంద్ర నిధులను మరింతగా రాబట్టే అంశంపై దృష్టి సారించాలి. వీఈఆర్ పరిధిలో ఉన్న 6 అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల్లో అద్భుతమైన అభివృద్ధి జరగాలి. ఈ ప్రాజెక్టును వినియోగించుకుని ప్రతి ప్రాంతంలోనూ మౌలిక సదుపాయాల కల్పన పూర్తి స్థాయిలో జరగాలి. స్థానిక ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనులు చేపట్టాలి.. ప్రాజెక్టులను రాబట్టాలి. పెట్టుబడుల సాధన ద్వారా వివిధ రంగాల్లో ఉద్యోగాలను కల్పించే దిశగా చర్యలు చేపట్టాలి. ఈ మేరకు స్థానికంగా ఉండే యువతకు స్కిల్స్ అప్ గ్రేడ్ చేయాలి. కోస్టల్ మేనేజ్మెంట్ ప్రణాళికలకు అనుగుణంగా ప్రాజెక్టులు చేపట్టాలి. పరిశ్రమలు, టౌన్ షిప్ ఎకో సిస్టమ్, టూరిజం ప్రాజెక్టులను అందుబాటులోకి తీసుకురావాలి. దీంట్లో భాగంగా పీపీపీ ప్రాజెక్టులను అమల్లోకి తీసుకురావడంతోపాటు.. వాటికి వీజీఎఫ్ స్కీం అమలు చేసే అంశాలను పరిశీలించండి. సి.ఆర్.జెడ్. నిబంధనలకు అనుగుణంగా వీఈఆర్ ప్రాజెక్టును పూర్తి చేద్దాం. జరుగుతున్న అభివృద్ధి.. చేపడుతున్న ప్రాజెక్టులు.. వీటి వల్ల కలిగే ప్రయోజనాలు.. ఉద్యోగ-ఉపాధి అవకాశాలు వంటి అంశాలను ప్రజలకు ఎప్పటికప్పుడు చెప్పాలి. వీఈఆర్ అభివృద్ధి ప్రణాళికల్లో విద్యా సంస్థలను... యూనివర్శిటీలను కలుపుకుని వెళ్లాలి. ముఖ్యంగా ఆంధ్రా యూనివర్శిటీ సేవలను వినియోగించుకోవాలి."అని ముఖ్యమంత్రి అన్నారు.

**బే సిటీ కోసం ప్రత్యేక ఎగ్జిక్యూటివ్ కమిటీ..** "బేసిటీ ప్రాజెక్ట్ అమలు కోసం ఎగ్జిక్యూటివ్ కమిటీని ఏర్పాటు చేయాలి. అన్ని ప్రాజెక్టులను అనుసంధానం చేస్తే మెరుగైన ఫలితాలు వస్తాయి. జీసీసీ, ఫిన్ టెక్, లాజిస్టిక్స్ ఇంటిగ్రేషన్ రంగాలపై దృష్టి సారించాలి. ఈస్ట్ టూ వెస్ట్ కనెక్టివిటీపై ఇప్పుడు జాతీయ స్థాయిలో చర్చ జరుగుతోంది. ఇటీవలే ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఇదే అంశాన్ని ప్రస్తావించారు.

## లోక్‌సభ స్పీకర్‌పై మళ్లీ అవిశ్వాసం..

### తొలిసారి రాహుల్ వద్దకు కేంద్ర మంత్రి!



**న్యూఢిల్లీ, ఆగష్టు 5 (వార్తాప్రభ) :** పార్లమెంటు వర్షాకాల సమావేశాలు హాట్ హాట్‌గానే కొనసాగుతున్నాయి. గత నెల 20న ప్రారంభమైన సమావేశాలు తొలి 10 రోజుల పాటు నీట్ పరీక్ష ప్రశ్న పత్రం లీకేజీ ఘటనపై అట్టుడికాయి. కాక్రోచ్ జనతా పార్టీ నిరసన, దీనికి మద్దతుగా కాంగ్రెస్ అగ్రనేతలు.. ప్రధాని నరేంద్ర మోడీ నివాసం ముందు.. మెరుపు ధర్నాకు దిగడం.. వంటి పరిణామాలతో పార్లమెంటు ఉభయ సభలు ఎలాంటి చర్చలు చేపట్టకుండానే వాయిదాల పర్వంతో ముగిసిపోయాయి. అయినప్పటికీ.. వందేమాతరం, జనన మరణ ధ్రువీకరణల బిల్లులను కేంద్రం ఆమోదించుకుంది. ఇక, ఇప్పుడుకీలకమైన పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజన బిల్లు విషయం పెండింగులో ఉంది. దీనిని పార్లమెంటులో ప్రవేశపెట్టి.. తక్షణమే ఆమోదించుకోవాలని కేంద్రం ప్రయత్నిస్తోంది. కానీ, ప్రతిపక్షాలు మాత్రం.. సహకరించడం లేదని కేంద్రం ఆరోపిస్తోంది. ముఖ్యంగా తమకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని, పదే పదే వాయిదా వేస్తున్నారని ప్రతిపక్షం ఆరోపిస్తుండగా.. మీరే సహకరించడం లేదంటూ కేంద్ర ప్రభుత్వం ఆరోపిస్తోంది. ఈ వ్యవహారం ఇలా సాగుతుండగా.. తాజాగా మరోసారి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టేందుకు కాంగ్రెస్ సిద్ధమైంది. గత ఏడాది కూడా ఇలానే లోక్‌సభ స్పీకర్ పై అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టారు. రాహుల్‌గాంధీకి మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని అప్పట్లోనూ ఆరోపించారు. దీనిపై చర్చ జరిగింది. ఓటింగులో ప్రతిపక్షం వీగి పోగా.. స్పీకర్ విజయం దక్కించుకున్నారు. ఇప్పుడు కూడా అదే పంథాలో కాంగ్రెస్ పయనించనుంది. ఇప్పుడు రెండు రకాల వ్యూహాలతో స్పీకర్పై అవిశ్వాసం ప్రవేశ పెట్టాలని నిర్ణయించుకుంది. పార్లమెంటు మొహం చూడని ప్రధానిని రప్పించడం, రాహుల్‌కు మాట్లాడేందుకు అవకాశం కల్పించడం, తద్వారా స్పీకర్‌ను లక్ష్యంగా చేసుకుని అవిశ్వాసం పెట్టాలని భావించింది. ఇక, ఈ విషయం తెరమీదకు రాగానే.. ప్రభుత్వ పక్షం అలెర్ట్ అయింది.

## సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు ఏసీబీ కోర్టు గ్రీన్ సిగ్నల్

● ఓటుకు నోటు కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రేవంత్ ● రూ.1 లక్ష పూచీకత్తుతో పాటు పలు షరతులు విధించిన ఏసీబీ కోర్టు ● యూకే, అమెరికా, జర్మనీ, చైనా పర్యటనకు గ్రీన్ సిగ్నల్ ● సెప్టెంబర్ 18లోగా పాస్‌పోర్ట్ తిరిగి ఇవ్వాలని ఆదేశం



**హైదరాబాద్,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు హైదరాబాద్‌లోని ఏసీబీ కేసుల ప్రత్యేక కోర్టు అనుమతి మంజూరు చేసింది. సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రేవంత్ రెడ్డి, అధికారిక పర్యటన నిమిత్తం తన పాస్‌పోర్ట్‌ను తిరిగి ఇవ్వాలని, విదేశాలకు వెళ్లేందుకు అనుమతించాలని కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం, పలు షరతులతో ఆయన విదేశీ పర్యటనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆగస్టు 3న జారీ చేసిన ఈ ఉత్తర్వుల ప్రకారం, సీఎం రేవంత్ రెడ్డి ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 10 వరకు యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే), అమెరికా, జర్మనీ, చైనా దేశాల్లో పర్యటించవచ్చు. అయితే, ఈ పర్యటనకు న్యాయస్థానం కొన్ని షరతులు విధించింది. రూ.1 లక్ష వ్యక్తిగత పూచీకత్తుతో పాటు ఒకరి హామీని సమర్పించాలని ఆదేశించింది. పర్యటన ప్రణాళిక, ఆయా దేశాల్లో బస చేసే వివరాలను కోర్టుకు అందించాలని స్పష్టం చేసింది. వీటితో పాటు కేంద్ర విదేశాంగ శాఖ నుంచి రాజకీయపరమైన అనుమతి పొందాలని, పర్యటన ముగించుకుని తిరిగి వచ్చాక 2026 సెప్టెంబర్ 18 లోగా తన పాస్‌పోర్ట్‌ను తిరిగి కోర్టులో జమ చేయాలని ఆదేశాల్లో పేర్కొంది. 2015లో నమోదైన ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డి మొదటి నిందితుడిగా (ఏ1) ఉన్నారు. అప్పట్లో ఆయన టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి వేం నరేందర్ రెడ్డికి అనుకూలంగా ఓటు వేయాలని నామినేటెడ్ ఎమ్మెల్యే ఎల్విస్ స్టీఫెన్‌సన్‌కు రూ.50 లక్షలు లంచం ఇచ్చేందుకు ప్రయత్నించారనే ఆరోపణలపై 2015 మే 31న అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు ఆయన్ను అరెస్ట్ చేశారు. ఈ కేసులో దాదాపు నెల రోజుల పాటు జైలులో ఉన్న రేవంత్ రెడ్డికి హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. బెయిల్ షరతుల్లో భాగంగా ఆయన తన పాస్‌పోర్ట్‌ను కోర్టుకు అప్పగించారు. విదేశాలకు వెళ్లాల్సి వస్తే ఏసీబీ కోర్టు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని అప్పట్లో హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులో రేవంత్ రెడ్డి, ఇతరులపై ఏసీబీ అధికారులు అవినీతి నిరోధక చట్టం, నేరపూరిత కుట్ర (ఐపీసీ 120బీ) కింద ఛార్జిషీట్ దాఖలు చేశారు. తనపై ఉన్న ఈ కేసును కొట్టివేయాలని కోరుతూ రేవంత్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ ప్రస్తుతం సుప్రీంకోర్టులో విచారణ దశలో ఉంది.

**IN THE COURT OF THE 12th Addl. District JUDGE AT VIJAYAWADA**

EA No: 80/2024
in E.P No. 754/2018
in ARB O.P No. 157/2016

Between :-

Maganti Swaroopa and others. .......... claim petitioners

AND

M/s Sakthi Finance limited and others...........Respondents

To,

2వ రెస్పాండెంట్ : -
కోనేరు విజయ లక్ష్మీ, భర్త శ్రీనివాసరావు, నివాసం : డి. నెం : 74-12/1-4 ఫ్లాట్ నెం : 34, న్యూ ఆర్.టి.సి కాలనీ, పటమట, విజయవాడ-7,

3వ రెస్పాండెంట్ :-
ఎన్. సుబ్బారావు, తండ్రి : నారాయణ స్వామి, నివాసం: డోర్‌నెం: 8-133, ప్రసాదంపాడు, విజయవాడ రూరల్ మండలం, కృష్ణాజిల్లా.

4వ రెస్పాండెంట్ :
కోనేరు శ్రీనివాసరావు, తండ్రి : కె.గోపాలరావు, నివాసం : డోర్ నెం: 74-12/1-4 ఫ్లాట్ నెం: 34,ఆటోనగర్ గేటు ఎదుట, న్యూ ఆర్.టి.సి కాలనీ, పటమట, విజయవాడ-7,

పై నెంబరు ఇ.ఎ లో 2వ,3వ మరియు 4వ రెస్పాండెంట్స్ అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిన తీసు కొనకుండా తిప్పిపంపిన కారణంగా కోర్టు వారు ఈ న్యూస్ పేపరు ద్వారా తెలియజేయ వలసినదిగా ది.27-08.2026న కు వాయిదా వేసినారు.. సదరు వాయిదా రోజున ఉదయం 10.30లకు మీరు స్వయంగాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై తమకు ఏవైన ఆక్షేపణలు, అభ్యంతరాలు ఉన్నచో తెలుపు కొనవలెను. లేనిచో మీ పరోక్షముగా తీర్మానం చేయుదురని ఇందుమూలంగా తెలియజేయడ మైనది.

శ్రీకోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం
వాయిదా తేది 27-08-2026

ఇట్లు : నర్రా నాగేశ్వరరావు,
నర్రా గాయత్రి,
నర్రా నగేష్ కుమార్
న్యాయవాదులు, విజయవాడ-8

విజయవాడ,
తేది: 05-08-2026

**IN THE COURT OF THE 12th Addl. District JUDGE AT VIJAYAWADA**

EA No: 81/2024
in E.P No. 754/2018
in ARB O.P No. 157/2016

Between :-

Maganti Swaroopa and others. .......... claim petitioners

AND

M/s Sakthi Finance limited and others...........Respondents

To,

2వ రెస్పాండెంట్ : -
కోనేరు విజయ లక్ష్మీ, భర్త శ్రీనివాసరావు, నివాసం : డి. నెం : 74-12/1-4, ఫ్లాట్ నెం : 34, న్యూ ఆర్.టి.సి కాలనీ, పటమట, విజయవాడ-7,

3వ రెస్పాండెంట్ :-
ఎన్. సుబ్బారావు, తండ్రి : నారాయణ స్వామి, నివాసం: డోర్‌నెం: 8-133, ప్రసాదంపాడు, విజయవాడ రూరల్ మండలం, కృష్ణాజిల్లా.

4వ రెస్పాండెంట్ :
కోనేరు శ్రీనివాసరావు, తండ్రి : కె.గోపాలరావు, నివాసం : డోర్ నెం: 74-12/1-4 ఫ్లాట్ నెం: 34,ఆటోనగర్ గేటు ఎదుట, న్యూ ఆర్.టి.సి కాలనీ, పటమట, విజయవాడ-7,

పై నెంబరు ఇ.ఎ లో 2వ,3వ మరియు 4వ రెస్పాండెంట్స్ అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిన తీసు కొనకుండా తిప్పిపంపిన కారణంగా కోర్టు వారు ఈ న్యూస్ పేపరు ద్వారా తెలియజేయ వలసినదిగా ది.27-08.2026న కు వాయిదా వేసినారు.. సదరు వాయిదా రోజున ఉదయం 10.30లకు మీరు స్వయంగాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై తమకు ఏవైన ఆక్షేపణలు, అభ్యంతరాలు ఉన్నచో తెలుపు కొనవలెను. లేనిచో మీ పరోక్షముగా తీర్మానం చేయుదురని ఇందుమూలంగా తెలియజేయడ మైనది.

శ్రీకోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం
వాయిదా తేది 27-08-2026

ఇట్లు : నర్రా నాగేశ్వరరావు,
నర్రా గాయత్రి,
నర్రా నగేష్ కుమార్
న్యాయవాదులు, విజయవాడ-8

విజయవాడ,
తేది: 05-08-2026

## 'చట్టం'తో బీసీలకు రక్షణ

● మంత్రులు సవిత, అచ్చెన్నాయుడు ● బీసీలకు మరో ఎన్నికల హామీని నెరవేర్చుతున్నాం ● బీసీ రక్షణ చట్టానికి తుదిరూపు ఇస్తున్నాం ● దేశంలోనే మొట్టమొదటిసారిగా బీసీ రక్షణ చట్టం తీసుకొస్తున్న ఏపీ : సవిత ● బీసీలను కులం, వృత్తుల పేరుతో దూషిస్తే కఠిన చర్యలు ● త్వరలో జిల్లా స్థాయిలోనూ అభిప్రాయాల సేకరణ ● జాతీయ బీసీ కమిషన్ సూచనలతో చట్టాన్ని అసెంబ్లీలో ఆమోదిస్తాం ● కేంద్ర ప్రభుత్వ సహకారంతో బీసీ రక్షణ చట్టాన్ని తీసుకొస్తాం ● 5 ఏళ్ల పాటు బీసీలను వేధించిన గత పాలకులు: మంత్రి అచెన్నాయుడు ● రెండేళ్ల నుంచి బీసీ రక్షణ చట్టం రూపకల్పనపై చర్చిస్తున్నాం ● స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్ల పెంపునకు కృషి ● విజయవాడలో మంత్రి సవిత నేతృత్వంలో బీసీ రక్షణ చట్టంపై కీలక భేటీ ● పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు






**విజయవాడ,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** బీసీ రక్షణ చట్టంతో వెనుబడిన వర్గాలు గౌరవ ప్రదంగా సామాజిక జీవనం కొనసాగించేలా రక్షణ కల్పిస్తున్నామని, కులం, వృత్తుల పేరుతో దూషిస్తే కఠినంగా శిక్షించేలా చట్టం రూపొందిస్తున్నామని మంత్రులు ఎస్.సవిత, అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ చట్టంపై మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల అభిప్రాయాలు తీసుకున్నామని, త్వరలో జిల్లా స్థాయిలోనూ బీసీ సంఘాల ప్రతినిధుల నుంచి సలహాలు తీసుకుంటామని తెలిపారు. బీసీ ముసాయిదా రక్షణ చట్టం జాతీయ బీసీ కమిషన్ దృష్టికి తీసుకెళతామని, అక్కడ అనుమతి రాగానే అసెంబ్లీలో ఆమోదానికి ప్రవేశపెడతామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో వీలైనంత త్వరగా బీసీ రక్షణ అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. విజయవాడలోని మురళీ ఫార్చ్యూన్ హోటల్ లో బీసీ ముసాయిదా రక్షణ చట్టంపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆధ్వర్యంలో బీసీ సామాజిక వర్గానికి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో బుధవారం కీలక సమావేశం జరిగింది. సమావేశ అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రులు మాట్లాడారు. ముందుగా మంత్రి సవిత సవిత మాట్లాడుతూ.. ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు బీసీ రక్షణ చట్టాన్ని కూటమి ప్రభుత్వం తీసుకొస్తోందన్నారు. బీసీలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక గుర్తింపే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. బీసీలను వేధించినా, జాతి, కుల వృత్తుల పేరుతో దూషించినా బీసీ రక్షణ చట్టం కింద శిక్షార్హులున్నారు. బీసీ రక్షణ చట్టం కేసుల్లో సత్వర పరిష్కారానికి ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. దేశంలోనే మొట్టమొదటి సారిగా ఏపీలోనే బీసీ రక్షణ చట్టాన్ని రూపొందిస్తున్నామన్నారు. సమావేశంలో ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందజేసిన సలహాలు సూచనలను ఇప్పటికే రూపొందించిన బీసీ ముసాయిదా రక్షణ చట్టం బిల్లులో పొందుపరుస్తామన్నారు. త్వరలో జిల్లాల్లోనూ బీసీ సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలను కూడా పరిగణలోకి తీసుకుంటామన్నారు. తుది నివేదికను త్వరలో జాతీయ బీసీ కమిషన్ కు అందజేస్తామన్నారు. బీసీ కమిషన్ నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే, అసెంబ్లీలో ఆమోదానికి బీసీ రక్షణ చట్టాన్ని సభలో ప్రవేశపెడతామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో బీసీ రక్షణ చట్టం అమలుకు కృషి చేస్తామని మంత్రి సవిత వెల్లడించారు. బీసీల అభ్యున్నతే లక్ష్యంగా అన్న ఎన్టీఆర్ పార్టీ ని స్థాపించారన్నారు.

## చట్టం ముందు అందరూ సమానులే.. జగన్ కేసుల్లో 13 ఏళ్ల జాప్యం..

### -రాజ్యసభలో సత్వర న్యాయంపై బలంగా స్వరమెత్తిన ఎంపీ చింతకాయల విజయ్.



**న్యూఢిల్లీ, ఆగష్టు 5 (వార్తాప్రభ) :** పార్లమెంట్ రాజ్యసభలో ప్రతిపాదించిన 'సుప్రీంకోర్టు న్యాయమూర్తుల (సవరణ) బిల్లు - 2026'కు తెలుగుదేశం పార్టీ తరపున ఎంపీ చింతకాయల విజయ్ పరిపూర్ణ మద్దతు ప్రకటించారు. సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్యను 33 నుండి 37కు పెంచడం సకాలంలో తీసుకున్న అభినందనీయమైన నిర్ణయమని పేర్కొన్నారు. సత్వర న్యాయం అందించే దిశగా ఈ-కోర్టులు, ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీని, అమరావతిలో జ్యుడీషియల్ మౌలిక వసతుల కల్పనకు విశేష కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్‌ను ఆయన సభలో ప్రముఖంగా ప్రశంసించారు. చట్టం ముందు సామాన్యులైనా, అత్యంత బలవంతులైనా సమానులేనని, న్యాయం ఆలస్యం అవ్వడం అంటే న్యాయం నిరాకరించబడటమేనని ఎంపీ విజయ్ స్పష్టం చేశారు. ఇదే సందర్భంలో ఏపీ మాజీ సీఎం వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి అక్రమాస్తుల కేసులను ఆయన రాజ్యసభ సాక్షిగా ఎలుగెత్తి చాటారు. జగన్‌పై 2013లో నమోదైన సీబీఐ, ఈడీ కేసులు 13 ఏళ్లు గడుస్తున్నా విచారణ ముందుకు సాగాలేదు అని అన్నారు. డిశ్చార్జ్ పిటిషన్లు, న్యాయమూర్తుల బదిలీల సాకుతో ఉద్దేశపూర్వకంగానే జాప్యం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా సకాలంలో విచారణ జరగాలని, ఇలాంటి సుదీర్ఘ జాప్యాల వల్ల న్యాయవ్యవస్థపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లుతుందని ఆయన కుండబద్దలు కొట్టారు.

# బిసి రక్షణ చట్టానికి తుది రూపు

● రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు వీరంకి వీరస్వామి



**నందిగామ,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** ఎన్నికల ముందు అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ రక్షణ చట్టం తీసుకొస్తాం అన్న ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట నిలబెట్టుకునే దిశగా అడుగులు వేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు వీరంకి వీరాస్వామి హర్షం వ్యక్తం చేశారు. బుధవారంఎమండల పరిధిలోని కంచల గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పత్రిక విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా బీసీ రక్షణ చట్టానికి తుది రూపు ఇవ్వడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు సిద్ధమవుతున్నారని వీరంకి వీరాస్వామిపేర్కొన్నారు.గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బీసీలను అన్ని రంగాల్లో ముందంజలో నిలిపే విధంగా సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుందన్నారు.బీసీ రక్షణ చట్టాన్ని తీసుకురావడానికి చర్యలు ప్రారంభించారని బీసీలను కులాలు,వృత్తుల పేరుతో దూషించిన వారిపై దాడులకు దౌర్జన్యాలకు దిగితే– ఎస్సీ– ఎస్టీ అట్రాసిటీ చట్టం మాదిరిగా రక్షణ చట్టం రూపొందిస్తున్నారని వీరస్వామి వ్యక్తం చేశారు.బీసీలపై జరిగే దాదాపు 15 రకాల దాడులు, వేధింపులు ఈ సెక్షన్ కింద నేరాలుగా గుర్తిస్తారని బీసీ రక్షణ చట్టంలో భాగంగా కేసులు సత్వరమే పరిష్కారం కావడానికి ప్రత్యేక కోర్టులు కూడా ఏర్పాటు చేయటానికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని వీరాస్వామి పేర్కొన్నారు.ముఖ్యమంత్రి శ్నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు కూటమి ప్రభుత్వానికి నాయకులకు వీరస్వామి కృతజ్ఞతలు తెలియజేశారు.

# దోమల నివారణకు మున్సిపాలిటీ ప్రత్యేక చర్యలు

● ప్రజలు పరిశుభ్రత పాటించి సహకరించాలి :

మున్సిపల్ కమిషనర్ కె. మనోజ



**తిరువూరు,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని దోమల ద్వారా వ్యాపించే సీజనల్ వ్యాధులను నివారించేందుకు తిరువూరు మున్సిపాలిటీ ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు మున్సిపల్ కమిషనర్ కె. మనోజ తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డుల్లో ప్రతిరోజూ పారిశుద్ధ్య సిబ్బందితో దోమల నివారణ మందులను పిచికారీ చేయడంతో పాటు ఫాగింగ్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. దోమల ఉత్పత్తికి అనుకూలంగా ఉండే నీటి నిల్వలను గుర్తించి తొలగిస్తున్నామని, మురుగు కాలువలను శుభ్రపరిచే పనులు కూడా నిరంతరం కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రజలు తమ ఇళ్ల పరిసరాల్లో కొబ్బరి చిప్పలు, పాత టైర్లు, కుండీలు, డబ్బాలు వంటి వాటిలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధుల నివారణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని కమిషనర్ అన్నారు. ఎక్కడైనా దోమల ఉద్ధృతి ఎక్కువగా ఉన్నట్లు గమనించినా లేదా పారిశుద్ధ్య సమస్యలు ఉన్నా వెంటనే మున్సిపాలిటీ అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తోందని ఆమె తెలిపారు.

# వానరాలను కట్టడి చేయండి



**విసన్నపేట,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో వేలాది వానరాలు దండు ప్రజల మధ్యన సంచరిస్తున్నాయని ప్రజలు భయభ్రాంతులను సర్వత్రా వినిపిస్తుంది. మొన్నటి టిడిపి పరిపాలనలో ఒకసారి, నిన్నటి వైసిపి పరిపాలనలో ఒకసారి వానరాలను పట్టించి అటవీ ప్రాంతానికి తరలించడం జరిగింది. కానీ ప్రస్తుతం వేలాది ఓనరాలు రావడం పట్ల పరిసర ప్రాంత వాసులు షాక్ నకు గురవుతున్నారు.

# నేడు విద్యుత్ అంతరాయం



**కోడూరు, ఆగష్టు 5 (వార్తాప్రభ) :** కోడూరు మండలం లోని విశ్వనాథపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామ ప్రజలకి 06-08-2026 న =ఋూా పనులలో భాగంగా అవనిగడ్డ నుండి విశ్వనాథపల్లి కి వచ్చే 33 కేవీ లైన్ పోల్స్ వర్క్ కారణం గా ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఉయ్యూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.వి.సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు .

## ద్వారకా తిరుమల దేవస్థానానికి శ్రీ తిరుపతమ్మ ఆలయ సూపర్డెంట్ రాజు బదిలీ



**పెనుగంచిప్రోలు,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలులోని ప్రసిద్ధ శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో సూపరింటెండెంట్ గా విధులు నిర్వహిస్తున్న అధికారి రాజు బదిలీ అయ్యారు. దేవాదాయ శాఖ నుండి వచ్చిన అధికారిక ఉత్తర్వుల ప్రకారం ఆయనను పెనుగంచిప్రోలు దేవస్థానం నుండి పశ్చిమ గోదావరి జిల్లాలోనీ ప్రసిద్ధ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానమైన ద్వారకా తిరుమలకు బదిలీ చేశారు.

# బిడ్డ ఆరోగ్యానికి తల్లి పాలు శ్రేయస్కరం - డాక్టర్.నరేంద్ర కుమార్

● వెలగలేరులో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**జి.కొండూరు(వెలగలేరు),ఆగష్టు 5 (వార్తాప్రభ) :** బిడ్డ ఆరోగ్యానికి తల్లి పాలు శ్రేయస్కరమని డాక్టర్ నరేంద్ర కుమార్ వెల్లడించారు.ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా జి.కొండూరు మండలం, వెలగలేరు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలలో శనివారం ఐసిడిఎస్ మైలవరం ప్రాజెక్టు, వెలగలేరు సెక్టార్ సూపర్వైజర్ ఇందుపల్లి అన్నమ్మ ఆధ్వర్యంలో తల్లులు, బాలింతలకు తల్లిపాలు ప్రాముఖ్యత గురించి అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహిం చారు.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా వెలగలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యధికారి డా. నరేంద్ర కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన వెంటనే శిశువుకు ముర్రుపాలు పట్టించడం ఎంతో అవసరమన్నారు. పుట్టిన తొలి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు.తల్లి పాలలో శిశువు ఎదుగుదలకు అవసరమైన అన్ని పోషకాలు ఉండటంతో పాటు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు. తల్లిపాలు శిశువుకు తొలి ఆహారం, తొలి టీకా, ప్రకృతి ప్రసాదించిన అమృతమని పేర్కొన్నారు. సూపర్వైజర్ అన్నమ్మ మాట్లాడుతూ ఆగస్టు 1 నుంచి 7 వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు జరుగుతాయని,అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించ డం జరుగుతుందని తెలిపారు. తల్లిపాలపై ఉన్న అపోహలను తొలగించుకోవాలని, శిశువుల ఆరోగ్యవంతమైన భవిష్యత్ కోసం ప్రతి తల్లి తల్లిపాలను తప్పనిసరిగా అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ పి. రత్నమణి, ఏ ఎన్ ఎం పార్వతి, అంగన్వాడీ కార్యకర్తలు, అంగన్వాడీ హెల్పర్లు,గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు ఎమ్మెల్సీ టిక్కెట్ హామీ నిలబెట్టుకోవాలి : ఎమ్మార్పీఎస్ డిమాండు



**కాకినాడ,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** మాదిగ సామాజిక వర్గానికి ఎమ్మెల్సీ సీటు ఇస్తామని 2024లో చంద్రబాబు ఇచ్చిన ఎన్నికల హామీ నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్ నేత ముమ్మిడివరం చిన్న సుబ్బారావు డిమాండు చేశారు.పద్మశ్రీ డా. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు బుధవారం కాకినాడ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌లో జరిగిన ఎమ్మార్పీఎస్, ఎంపిఎస్ సమావేశం ఇంచార్జి పసుపులేటి చిన్నబాబు మాదిగ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ఎంపిఎస్ జాతీయ సీనియర్ నాయకులు మాజీ పొలిటికల్ బ్యూరో సభ్యులు ముమ్మిడివరం చిన్న సుబ్బారావు మాదిగ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ 2024 హామీ – 2026 వరకు నిరీక్షణ 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా నుండి మాదిగ సామాజిక వర్గానికి ఎమ్మెల్సీ పదవి ఇస్తామని బహిరంగ హామీ ఇచ్చిందన్నారు. అయితే ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయినా ఆ హామీ ఇప్పటికీ కాగితాలకే పరిమితమైందన్నారు.ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మాదిగ జనాభా 18–20% వరకు ఉన్నప్పటికీ, గత దశాబ్దకాలంగా శాసనసభలో కానీ, శాసనమండలిలో కానీ మాదిగ ప్రాతినిధ్యం శూన్యమన్నారు. నామినేటెడ్ పదవుల్లోనూ ప్రాధాన్యత కరువైంది. ఈ నేపథ్యంలో మాదిగ సామాజిక వర్గంలో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోందన్నారు. కోనసీమ జిల్లాలో మాదిగలకు బలమైన సామాజిక పునాది ఉన్న ఎమ్మెల్సీ ఇవ్వకపోవడం ఉపయోగించుకుని వదిలేశారనే భావనను కలిగిస్తోందన్నారు. రాబోవు ఎమ్మెల్సీ నామినేషన్లలో అవకాశం ఇవ్వకపోతే అది ప్రత్యక్ష రాజకీయ తిరుగుబాటుకు దారితీస్తుందని హెచ్చరించారు.పి.గన్నవరం నియోజకవర్గంలో మాదిగ ఓటర్లు నిర్ణయాత్మక శక్తి. ఇక్కడ టీడీపీ ఇంచార్జి పదవి, 2029 ఎమ్మెల్యే టికెట్ మాదిగలకు ఇవ్వకపోతే సాంప్రదాయ ఓటు బ్యాంకు చీలిపోయే ప్రమాదం ఉందన్నారు. 2024లో ఎంపిఎస్ పోటీ చేయకపోవడం వల్లనే టీడీపీ గెలిచిందనే వాదన బలంగా ఉందన్నారు. వార్డు నుంచి జెడ్పీటీసీ వరకు జనాభా దామాషా ప్రకారం సీట్లు ఇవ్వాలనే డిమాండు గ్రామస్థాయిలో ఎంపిఎస్, ఎమ్మార్పీఎస్, కేడర్‌ను బలోపేతం చేస్తుందన్నారు. ఇది 2029 సార్వత్రిక ఎన్నికలకు గ్రౌండ్ ప్రిపరేషన్ లాంటిదన్నారు.పై డిమాండ్లు నెరవేర్చకపోతే మేము తెలుగుదేశం పార్టీ విధి విధానాలతో విభేదిస్తామని అన్నారు. టీడీపీకి సరైన బుద్ధి చెప్తూ వ్యతిరేకంగా కోనసీమ జిల్లాలో మాదిగలు,మందకృష్ణ మాదిగ స్థాపించిన మహాజన సోషలిస్టు పార్టీని బలపరచి మా సత్తా చాటుకుంటామని చిన్న సుబ్బారావు మాదిగ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా ఎంఎల్ఎఫ్ అధ్యక్షులు కిలాడి దయానందరాజు, కాకినాడ జిల్లా కో– ఇన్చార్జి పలివెల నవీన్ మాదిగ,కాకినాడ టౌన్ అధ్యక్షులు తుమ్మలపల్లి సంతోష్ మాదిగ,కాకినాడ జిల్లా కో ఇంచార్జి వల్లూరు సత్తిబాబు, కాకినాడ టౌన్ ఎంఎస్పీ అధ్యక్షులు పల్లపాటి శీను, కాకినాడ జిల్లా ఎంఎస్పి మాజీ ప్రధాన కార్యదర్శి దూలపల్లి వెంకటరమణ మాదిగ, పెద్దాపురం ఎంఎస్పీ మండల అధ్యక్షులు విప్పర్తి రవి మాదిగ, కాకినాడ రూరల్ మండలం అధ్యక్షులు వేమగిరి రవి మాదిగ, ఎంఎస్పీ గౌరవ అధ్యక్షులు ఉడత వీరబాబు,ఇంధన చిన్నారి,మిరియాల వీరబాబు, నరుకుర్తిరాజు, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ కే. మనోజ చేతుల మీదుగా వికసిత భారతదేశం--ముందడుగు కార్యక్రమం ప్రారంభం



**తిరువూరు, ఆగష్టు 5 (వార్తాప్రభ) :** మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన "వికసిత భారతదేశం--ముందడుగు" కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ కే. మనోజ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్‌ను కమిషనర్ కే. మనోజ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ యువత దేశ భవిష్యత్తుకు మూలస్తంభమని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు మాట్లాడుతూ, సమాజంలో ప్రతి ఒక్కరికీ ఏదో ఒక వ్యసనం ఉండే అవకాశం ఉందని, వాటి నుంచి బయటపడేందుకు ఆత్మవిశ్వాసం, ఆధ్యాత్మిక చింతన, నైతిక విలువలు అవసరమని తెలిపారు. ముఖ్యంగా నేటి భారతదేశంలో యువతీ యువకులు డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసై తమ భవిష్యత్తును, కుటుంబాలను, జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల ఆరోగ్య, మానసిక, సామాజిక, ఆర్థిక సమస్యలు తలెత్తుతాయని పేర్కొంటూ, యువత విద్య, ఉపాధి, క్రీడలు, సేవా కార్యక్రమాలు, ఆధ్యాత్మికత వైపు దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాపిత బ్రహ్మకుమారీస్ సభ్యులు, యువతీ యువకులు పాల్గొన్నారు.

# బీపీటీ సన్న బియ్యం విక్రయ కేంద్రం ప్రారంభం -- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

● '2 ఏళ్ల నమ్మకం--అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమంలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు






**గన్నవరం,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** సామాన్య ప్రజలకు నాణ్యమైన బీపీటీ సన్న బియ్యాన్ని తక్కువ ధరకే అందించాలనే ఉద్దేశంతో గన్నవరం రైతు బజార్‌లో ఏర్పాటు చేసిన బీపీటీ సన్న బియ్యం విక్రయ కేంద్రాన్ని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ప్రారంభించారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు బీపీటీ స్టీమ్ సన్న బియ్యం కిలో రూ.52, రా రైస్ కిలో రూ.50 చొప్పున, ప్రతి కుటుంబానికి నెలకు 10 కిలోల వరకు అందజేస్తామని తెలిపారు. అనంతరం గన్నవరం ఎస్సీ కాలనీలో నిర్వహించిన '2 ఏళ్ల నమ్మకం--అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కూటమి ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధిని సమానంగా అమలు చేస్తోందని, గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో దెబ్బతిన్న రహదారులను దశలవారీగా పునరుద్ధరిస్తున్నామని చెప్పారు. పట్టిసీమ ద్వారా సాగునీరు అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. చిక్కవరం చెరువు ఘటనపై నిర్లక్ష్యాన్ని సహించబోమని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. అనంతరం గన్నవరం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) కింద బాపులపాడు, గన్నవరం, ఉంగుటూరు, విజయవాడ రూరల్ ప్రాంతాలకు చెందిన మొత్తం 35 మంది లబ్ధిదారులకు రూ.25.67 లక్షల విలువైన ఆర్థిక సాయం చెక్కులను పంపిణీ చేశారు. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వీరపనేనిగూడెం గురుకులంలో ఆయుర్వేద వైద్య శిబిరం

● 600 మంది విద్యార్థులకు ఉచిత వైద్య సేవలు, ఔషధాల పంపిణీ





**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** వీరపనేనిగూడెంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో కానుమోలు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో బుధవారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ వాహిని ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో సుమారు 600 మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, రోగనిరోధక శక్తి పెంపొందించే ఇమ్యూనిటీ బూస్టర్లు, జలుబు, దగ్గు, చర్మవ్యాధులు, నొప్పులు, ఇతర సాధారణ ఆరోగ్య సమస్యలకు అవసరమైన ఆయుర్వేద మందులను పంపిణీ చేశారు. విద్యార్థులకు అశ్వగంధ చూర్ణం, పునర్నవాసవం, చ్యవన్‌ప్రాశ్ లేహ్యం కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఈ. గిరికుమారి, హెల్త్ సూపర్వైజర్ జ్యోతి, వైద్య సిబ్బంది పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ఇటువంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని నిర్వాహకులు తెలిపారు.

# ఎల్‌నినో ప్రభావిత పంట పొలాలను పరిశీలించిన ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి



**పెడన,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం గౌరవ ఉపకులపతి డా. పి.వి. సత్యనారాయణ కృష్ణా జిల్లాలో ఎల్‌నినో ప్రభావానికి గురైన పంట పొలాలను సందర్శించి పంటల పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పామర్రు పెడన, బంటుమిల్లి గూడూరు మండలాల్లోని వరి పొలాలను సందర్శించి వర్షాభావ పరిస్థితులు అధిక ఉష్ణోగ్రతల కారణంగా పంటలపై ఏర్పడిన ప్రభావాన్ని పరిశీలించారు. రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, ప్రస్తుత పరిస్థితుల్లో తీసుకోవాల్సిన యాజమాన్య చర్యలపై శాస్త్రీయ సూచనలు చేశారు. రైతులు నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవడంతో పాటు, విశ్వవిద్యాలయం కృషి విజ్ఞాన కేంద్రాలు సూచిస్తున్న ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికలు, సమగ్ర పంట యాజమాన్య పద్ధతులు పోషకాలు మరియు చీడపీడల సమగ్ర నిర్వహణ చర్యలను పాటించాలని ఉపకులపతి సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ సంచాలకులు డా రామచంద్ర రావు గుంటూరు ప్రాంతీయ పరిశోధన స్థానం సహ పరిశోధన సంచాలకులు డా దుర్గా ప్రసాద్, కేవికే అధిపతి డా సుధా రాణి కృష్ణా జిల్లా వ్యవసాయ అధికారి జ్యోతి రమణి కే వీ కే శాస్త్రవేత్తలు, మచిలీపట్టణం, ఘంటసాల పరిశోధన స్థానం అధిపతులు ఏ డి ఏ స్వర్ణ లత, రమాదేవి, మండల వ్యవసాయ అధికారులు శివ రామ క్రిష్ణ నాగ రాణి గుంటూరు అడ్వాన్స్ పోస్ట్ గ్రాడ్యుయేట్ సెంటర్ అధ్యాపకురాలు డా. రత్న కుమారి, గ్రామ విఏఏ విధ్యార్ధులు రైతులు పాల్గొన్నారు.

# అయోధ్య శ్రీ బాల రాముని దివ్య స్వర్ణ భరణాల స్పర్శ పూర్వజన్మ సుకృతం



**విస్సన్నపేట,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని కలగర రామచంద్రపురం శ్రీ అలివేలుమంగా గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు అయోధ్య శ్రీ బాలరాముని స్వర్ణ మణిమయ రత్న ఖచ్చిత దివ్యభరణాలు ధరించిన అభయ ప్రదాత అయిన శ్రీరాముని విరాజితాభరణ భూషణాలను భక్తులు వీక్షించేందుకు అందుబాటులో ఉంచారని మాజీ సర్పంచ్ దేశిరెడ్డి రమా శ్రీనివాసరెడ్డి దంపతులకు తెలియజేశారు. అయోధ్య శ్రీ రామ జన్మభూమి క్షేత్రంలో బాల రాముని దివ్యభరణాలైన మేలిమి బంగారంతో తయారుచేసిన స్వర్ణ ధనస్సు బాణం స్వర్ణపాదుకలు పరిసర ప్రాంత వాసులు స్పృశించి దర్శించుకున్నారు. స్వామివారి చేతులలో ఉండే దివ్యభరణాలను మనమందరం స్పృశించడం అందరి పూర్వజన్మ సుకృతమని అన్నారు. ఈ కార్యక్రమంలో దొడ్డ కృష్ణారెడ్డి పరిసర ప్రాంత గ్రామాలలోని భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ కొండలమ్మ అమ్మవారికి కుర్చీలు అందించిన రామన్నపేట పిఏసిఎస్ అధ్యక్షులు మురాల



**పెడన,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** వేమవరం గ్రామంలో వేంచేసి ఉన్నటువంటి శ్రీ కొండలమ్మ తల్లి అమ్మవారి దేవస్థానం నందు ఆషాడ మాసం సందర్భంగా కొంతమంది విరాళాలు ఇచ్చిన దాతలు గూడూరు మండలం రామన్నపేట గ్రామానికి చెందినటువంటి రామన్నపేట పి.ఎ.సి.ఎస్. అధ్యక్షులు మురాల ధనేష్ 60 కుర్చీలు విరాళంగా ఇచ్చి ఉన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఈడే మోహన్ రావు, కొండలమ్మ తల్లి అమ్మవారి ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు దాతలు పాల్గొన్నారు.

# శుక్రవారం మధ్యాహ్నం మండల ప్రజా పరిషత్ సమావేశం



**విస్సన్నపేట,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ గద్దల మల్లయ్య అధ్యక్షతన జరగనున్నదని ఎంపీడీవో చిన్న రాట్నాలు తెలియజేశారు.

# మందపాకల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్. డీకే బాలాజీ



**కోడూరు,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** కోడూరు మండల పరిధిలోనిమందపాకల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ డీ కే .బాలాజీఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, రోగులకు చికిత్స అందించే విధానం, మౌలిక సదుపాయాలు, మందుల లభ్యత, ప్రసూతి సేవలు, పరిశుభ్రత, సిబ్బంది పనితీరు వంటి పలు అంశాలను కలెక్టర్ పరిశీలించి సంబంధిత వైద్యాధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం పలు రికార్డులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలో జాయిన్ అయ్యి డిశ్చార్జ్ అయిన పలువురు రోగులకు ఫోన్లు చేసి ఆసుపత్రిలో అందిస్తున్న సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## 92 దేవాలయాలకు బోనాల పండుగ సందర్భంగా 30 లక్షల నిధులు మంజూరు

**-ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి,ఆగస్టు 5 (వార్తాప్రభ):** బోనాల పండుగ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని 92 దేవాలయాలకు తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన రూ.30,71,000 ఆర్థిక సహాయాన్ని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఆలయ ధర్మకర్తలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈఓ సత్యనారాయణ,మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకుడు రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంఅభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా బోనాల నిర్వహణకు రూ.20 కోట్లు కేటాయించారని,అందులో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 92 దేవాలయాలకు రూ.30.71 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారిశుద్ధ్యం,తాగునీరు, విద్యుత్, భద్రత,ట్రాఫిక్ నియంత్రణ,వైద్య సదుపాయాలు తదితర ఏర్పాట్లు సమన్వయంతో చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

## ఘనంగా బీరప్ప, అక్క మహంకాళి బోనాలు

**ఘనంగా కురుమ సంఘం ఆధ్వర్యంలో ఉత్సవాలు.**

**డప్పు చప్పుళ్లు, బోనాలు తో వైభవంగా ఊరేగింపు**



**కూకట్ పల్లి, ఆగస్ట్ 5(వార్తాప్రభ):** బోలక్‌పూర్ డివిజన్ పరిధిలో కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప, అక్క మహంకాళి బోనాల పండుగను అత్యంత వైభవంగా, నిర్వహించారు. కుల పెద్దలందరి ఆధ్వర్యంలో ఈ వేడుకలు కన్నుల పండుగగా సాగాయి. ఈ సందర్భంగా భక్తులు తొలుత బీరప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్క మహంకాళి అమ్మవారికి ఘనంగా బోనాలు సమర్పించారు. బీరప్ప ఆలయం నుంచి ప్రారంభమైన బోనాల ఊరేగింపు ప్రధాన వీధుల గుండా అక్క మహంకాళి గుడి వరకు కోలాహలంగా కొనసాగింది. సంప్రదాయ డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలతో ఊరేగింపు మార్గమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి, బీరప్ప స్వామికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు, కుల పెద్దలు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఉత్సవాల అనంతరం భక్తులకు అమ్మవారి ప్రసాద వితరణ చేపట్టారు.

## పంచాయతీ సెక్రటరీ జి. శ్యామ్ కుమార్ ని సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్




**పెనుగంచిప్రోలు, ఆగస్టు 5(వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు మేజర్ గ్రామపంచాయతీ సెక్రటరీ జి.శ్యామ్ కుమార్ ని సస్పెండ్ చేస్తూ ఉన్నతాధికారులు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో జరిగిన ఎంక్వైరీలో రూ.66 లక్షలు పంచాయతీ నిధులు దుర్వినియోగం అయినట్లు నిర్ధారణ అయింది. దీంతో కలెక్టర్ లక్ష్మీశా అతణ్ని సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

## కొప్పల్లి గ్రామంలో టీడీపీ ఇంటింటి ప్రచారం



**పెడన ఆగస్టు 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పెడన మండలం కొప్పల్లి గ్రామంలో బుధవారం నాడుడోర్ టూ డోర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ సర్పంచ్ కాగిత నాగబాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం నిర్వహించిన ప్రజా సంక్షేమ పథకాలను స్థానికులకు వివరించారు. బ్రోచర్ల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా నాగబాబు చెప్పారు

## అడవిలో గొర్రెలు మేపుకొనుటకు హక్కును కల్పించండీ

**గొర్రెల, మేకల సమస్యలపై షీప్స్ అండ్ గోట్ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ కే సరిత కు వినతిపత్రం అందజేసిన తెలంగాణ రాష్ట్రం గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్**



**హైదరాబాద్, ఆగస్టు 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** హైదరాబాద్ బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన్ కేంద్రంలో యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి జంగయ్య యాదవ్ అధ్యక్షతన జరిగిన "యాదవ కంఠం పుస్తకం" ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ భువనగిరి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్, షిప్ అండ్ గోట్ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ కె సరిత తిరుపతయ్య యాదవ్, మాజీ ఆర్.టి.ఐ కమిషనర్ తెలంగాణ రాష్ట్ర పోలీస్ ఫిర్యాదుల అథారిటీ మెంబర్ డాక్టర్ వర్రీ వెంకటేశ్వర్లు యాదవ్, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగన్న యాదవ్, యాదవ కార్పొరేషన్ వైస్ చైర్మన్ జి భాస్కర్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అడవిలో గొర్రెలు మేకలు మేపుకొనుటకు కేంద్ర ప్రభుత్వం నూతన జీవో ద్వారా హక్కును కల్పించాలని, నేషనల్ లైఫ్ స్టైల్ మిషన్ 5 లక్షల నుండి 10 లక్షలు లోపు లోన్లు మంజూరు చేసి, గొర్రె కాపరులకు చిన్న సన్న కారు రైతులకు న్యాయం చేయాలని,అలాగే ప్రమాద వశత్తు చనిపోయిన గొర్రెలకు, మేకలకు నష్టపరిహారం అందించాలని, ప్రమాదవశాస్తు చనిపోయిన గొర్రె కాపరులకు 10 లక్షల ఎక్స్ గ్రేషన్ ఇవ్వాలని వినతి పత్రం డా.కొమ్ము అశోక్ యాదవ్ అందజేశారు. సానుకూలంగా స్పందించిన చైర్మన్ కే సరిత ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి గొర్రెల, మేకల కాపారులకు తగిన న్యాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఆలయ కమిటీ బోర్డ్ మెంబర్ ఈశ్వరమ్మ యాదవ్, యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుడిగె శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మేకల లలిత యాదవ్, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్, శివ యాదవ్, సతీష్ యాదవ్, యాదవ రాజ్యాధికార సమితి అధ్యక్షులు బడుగుల నాగార్జున యాదవ్, రమేష్ యాదవ్, రవీందర్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, పెల్లి అంజయ్య యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత "చల్లపల్లి"ని కృష్ణా జిల్లాకు ఆదర్శంగా నిలుపుదాం .

**- ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణే లక్ష్యం. -జిల్లా కలెక్టర్ డీకే బాలాజి.**





**చల్లపల్లి:అవనిగడ్డ:ఆగస్టు5(వార్తాప్రభ ప్రతినిధి)** ప్రజారోగ్య పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణ రక్షణ లక్ష్యంగా సెప్టెంబరు 1 నుంచి చల్లపల్లి గ్రామంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించనున్నట్లు కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజి ప్రకటించారు. బుధవారం చల్లపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో వ్యాపారులు, దుకాణదారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో వ్యాపారులందరితో కలెక్టర్ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా విరమించుకునేలా ప్రతిజ్ఞ చేయించారు. చల్లపల్లి నుంచే మార్పుకు నాంది పలకాలని, గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లా పంచాయతీ అధికారిణి ఎం ధనలక్ష్మి మాట్లాడుతూ, ప్లాస్టిక్ నిషేధానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. జరిమానాలు విధించే పరిస్థితి రాకుండా వ్యాపారులు స్వచ్ఛందంగా నిబంధనలు పాటించాలని సూచించారు. అధికారులు, స్వచ్ఛంద సంస్థలు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని అన్నారు. స్వచ్ఛ చల్లపల్లి సారథి, రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ డి.ఆర్.కె. ప్రసాద్ మాట్లాడుతూ కృష్ణా జిల్లాను సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దే జిల్లా కలెక్టర్ ప్రయత్నాలకు ప్రజలంతా అండగా నిలవాలని కోరారు. చట్టాన్ని అందరికీ సమానంగా అమలు చేయాలని సూచిస్తూ, భవిష్యత్ తరాల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా మానుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో డీఎల్పీవో ఎం.డి. రాజావుల్లా, ఖాదీ బోర్డు సహాయ సంచాలకులు సత్యనారాయణ, తహసీల్దార్ వనజాక్షి, డాక్టర్ పద్మావతి, గ్రామ పంచాయతీ కార్యదర్శి పి.వి. మాధవేంద్రరావు, వర్తక సంఘం ప్రతినిధులు, వివిధ వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

**పురిటిగడ్డ ఆరోగ్య కేంద్రం పరిశీలన.** చల్లపల్లి మండలం పురిటిగడ్డ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. మౌలిక సదుపాయాలు, రోగులకు అందుతున్న వైద్య సేవలు ,మందుల నిల్వలు తదితరాలపై ఆరాతీశారు. రికార్డులు పరిశీలించడంతో పాటు పిహెసిలో అందుతున్న వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు.

## తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం..



**అల్లవరం, ఆగస్టు 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసిడిఎస్ సిడిపిఓ వై రమాదేవి అన్నారు. తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమాల్లో భాగంగా అల్లవరం మండలం కొమరగిరిపట్నం గ్రామంలోని మిలటరీ కాలనీ 83వ అంగనవాడి సెంటర్ లో తల్లులకు తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ రమాదేవి హాజరై మాట్లాడుతూ పుట్టిన బిడ్డ కు తల్లిపాలు ఇవ్వడం చాలా శ్రేష్టకరమైనదని, బిడ్డ ఆరోగ్యం ఉండేందుకు తల్లిపాలు దోహదపడతాయన్నారు. బిడ్డకు పాలు ఇవ్వడంపై కొందరి తల్లుల్లో అపోహలు ఉన్నాయని, అవి విడనాడాలని సూచించారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. వారికి అవసరమైన పోషక పదార్థాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కె వీ ఎల్ డీ కుమారి, అంగన్వాడి కార్యకర్తలు, ఆరోగ్యశాఖ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రూ.18 వేల విలువైన నోట్ పుస్తకాలు, స్టేషనరీ పంపిణీ



**హనుమాన్ జంక్షన్, ఆగస్టు 5(వార్తాప్రభ)** బాపులపాడు మండలం వీరవల్లి ఆర్‌పీహెచ్ కాలనీ మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సుమారు రూ.18 వేల విలువైన నోట్ పుస్తకాలు, స్టేషనరీ సామగ్రిని గ్రామ ప్రముఖులు, మాజీ సర్పంచ్ నందమూరి కృష్ణ ప్రసాద్ (చిట్టిబాబు) ఆర్థిక సహకారంతో పంపిణీ చేశారు. వరుసగా మూడో సంవత్సరం ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషం. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి రాంబాలసింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ గుండపనేని ఉమావర ప్రసాద్, పాఠశాల నిర్వహణ కమిటీ (ఎస్ఎంసీ) చైర్‌పర్సన్ బేతాళ సుజాత, ఎస్ఎంసీ కో-ఆప్టెడ్ సభ్యుడు మండాది రవీంద్ర తదితరులు పాల్గొని విద్యార్థులకు నోట్ పుస్తకాలు, స్టేషనరీ సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించారు. అలాగే విద్యార్థుల కోసం నిరంతరం సహాయం అందిస్తున్న నందమూరి కృష్ణ ప్రసాద్ సేవాభావాన్ని కొనియాడారు. ఈ సందర్భంగా నందమూరి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ అన్ని దానాల్లో విద్యాదానం గొప్పదని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలతో పాటు దాతలు అందించే సహాయాన్ని కూడా విద్యార్థులు సద్వినియోగం చేసుకుని చదువులో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. సహాయం అందుకున్న విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తూ నందమూరి కృష్ణ ప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## యాదవులపై వరుస దాడులు అత్యంత దురదృష్టకరం

**- బూరుబోయిన శ్రీనివాసరావు**



**కైకలూరు, ఆగస్టు 4(వార్తా ప్రభ)** యాదవ సామాజిక వర్గానికి చెందిన అమాయకులపై వరుసగా జరుగుతున్న దాడులు తీవ్ర ఆవేదనకు గురిచేస్తున్నాయని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుబోయిన శ్రీనివాసరావు (బిఎస్సార్) ఖండించారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల మాజీ మంత్రి అప్పలరాజు కుమారుడి ద్విచక్ర వాహన ప్రమాదంలో ఒక యాదవ వ్యక్తి ప్రాణాలు కోల్పోగా, తాజాగా వైఎస్సార్సీపీ శాసనసభ్యుడు విరూపాక్ష చేసిన దాడిలో అనంతపురం జిల్లా చిప్పగిరి మండలం సంగాల గ్రామానికి చెందిన శంకర్ యాదవ్ తీవ్రంగా గాయపడటం ఆందోళన కలిగిస్తోందన్నారు. శాంతియుతంగా ఉండే యాదవులే లక్ష్యంగా ఇలాంటి ఘటనలు జరగడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోకూడదని, ఈ ఘటనలపై అధికారులు నిష్పాక్షికంగా విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.

# వార్తా ప్రభ

# హైదరాబాద్

## అండమాన్-నికోబార్ ఐస్లాండ్ టీడీపీ పార్టీ అధ్యక్షుడు మాణిక్యరావుకు ఘన స్వాగతం.

**జూబ్లిహిల్స్ నూతన సీఐ ముత్తు యాదవ్ మర్యాదపూర్వక సన్మానం**



**హైదరాబాద్,ఆగస్టు 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అండమాన్--నికోబార్ ఐస్లాండ్ కేంద్రపాలిత ప్రాంతం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాణిక్యరావు హైదరాబాద్‌కు విచ్చేసిన సందర్భంగా ట్రూ హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు జూబ్లీహిల్స్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మారమోని శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరిస్తూ వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇటీవల జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా బాధ్యతలు స్వీకరించిన ముత్తు యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ప్రజలకు న్యాయబద్ధమైన, పారదర్శకమైన మరియు ప్రజా సేవకు అంకితమైన పోలీసింగ్ అందించాలని ఆకాంక్షిస్తూ, వారి పదవీకాలం విజయవంతంగా సాగాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా సేవ, సామాజిక ఐక్యత మరియు పరస్పర సహకారంతో సమాజ అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని ఈ సందర్భంగా నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో భారత్ కిసాన్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డీకే చంద్రశేఖర్ యాదవ్, గురుస్వామి, లక్ష్మణ్, రమణ, వంశీ, తదితర ప్రముఖులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## శిల్పారామం లో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం



**శేరిలింగంపల్లి,ఆగస్టు 5 (వార్తాప్రభ):** మాదాపూర్ లోని శిల్పారామంలో మంగళవారం 12వ జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖకు చెందిన కమిషనర్ ఫర్ హ్యాండ్లూమ్స్ కార్యాలయం, వీవర్స్ సొసైటీ హైదరాబాద్,శిల్పారామం సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. హెడ్ వీవర్స్ సర్వీస్ సెంటర్ అధికారి అరుణ్ కుమార్, సినీ నటీమణులు అమల,జయలలిత,గాయత్రీ భార్గవి,పద్మశ్రీ అవార్డు గ్రహీతలు గజం గోవర్ధన్, గజం అంజయ్య, చింతకింది మల్లేశం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఎత్నిక్ హాల్‌లో ఏర్పాటు చేసిన చేనేత చీరల ప్రదర్శనను వీక్షించి,చేనేత కార్మికుల పనితీరు, వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చేనేత వస్త్రాల వినియోగాన్ని పెంచి,చేనేత రంగాన్ని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో భగవద్గీత పారాయణం



**పెడన ఆగస్టు 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విశ్వ హిందూ పరిషత్ కృష్ణ జిల్లా వారు సంతాన వేణు గోపాల స్వామి ఆల యములో సాష్టాంగం భజన కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమం లో కృష్ణా అష్టకం విష్ణు సహస్ర నామ పారాయణం భగవద్గీత కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమం లో 26 మంది మహిళలు పాల్గొన్నారు విశ్వ హిందూ పరిషత్ కృష్ణ జిల్లా అధ్యక్షులు బూరగడ్డ శ్రీనాథ్ బహుకరించిన నూతన వస్త్రాములు లక్కీ డిప్ ద్వారా గెలిచిన సునీత మహిళకు అందచేసినారు ఈ కార్యక్రమం లో ఆలయ ధర్మకర్తలు జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం అయ్యప్ప వెంకట్రావు కూనపురెడ్డి శ్రీనివాసరావు దూళిపాల రాము ఆలయపూజారి శేషు గారు పాల్గొన్నారు ఈ కార్యక్రమం లో పాల్గొన్న మహిళలకు జిల్లా ప్రభావరి పీవీఎస్ నాయుడు అధ్యక్షులు బూరగడ్డ శ్రీనాద్ అభినందనలు తెలిపారు

## అగ్రి మోడల్ ఫార్మింగ్ వ్యవసాయం అధిక దిగుబడులకు కేరాఫ్ అడ్రస్



**విస్సన్నపేట ఆగస్టు 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అగ్రి మోడల్ ఫార్మింగ్ వ్యవసాయం అధిక దిగుబడులకు కేరాఫ్ అడ్రస్ అని తాత కుంట్ల ఐ ఎఫ్ సి క్లస్టర్ నందు ఒక ఎకరం వరి పొలం కౌలుకు తీసుకొని సేంద్రియ పద్ధతిలో ఓరి నాటు కార్యక్రమం నిర్వహించారు. ఐ ఎఫ్ సి యాంకర్ పర్సన్ శివాజీ మాట్లాడుతూ దమ్ములో ఆముదం పిండి మరియు వేప పిండి చల్లించడం జరిగిందని ఒరినారు వేళ్ళకు బీజామృతంతో నారు శుద్ధి చేశామని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఓడి, ఎఫ్ పి ఓ, ఐఎఫ్ సి, ఏ బి సి ఎం ఎఫ్, ఎం ఎస్, సి సి వివో ఏలు మరియు రైతులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఏమిటీ ఈ20 రచ్చ? మోడీ సర్కారు చేస్తున్న తప్పేంటి?

: బలంగా ఉన్నప్పుడు బలహీనతలు పక్కన పడి ఉంటాయి. ఎప్పుడైతే బలహీనతలు ఎక్కువ అవుతుంటాయి అప్పటివరకు వెన్నంటి ఉన్న బలాలు తగ్గిపోతుంటాయి. ఈ తీరు వ్యక్తుల విషయంలోనే కాదు వ్యవస్థల విషయంలోనూ కనిపిస్తుంది. అత్యంత శక్తివంతమైన ప్రభుత్వంలో జరిగే తప్పులు.. దొర్లే లోపాలు సదరు 'శక్తి' భారీగా ఉన్నంత కాలం ఫర్లేదన్నట్లుగా ఉంటాయి. ఎప్పుడైతే సదరు పవర్ ఫుల్ ప్రభుత్వంలో 'పవర్' తగ్గే కొద్దీ అప్పటివరకు నామమాత్రంగా ఉండే లోపాలు పెద్ద సమస్యలుగా మారి.. ప్రభుత్వానికి రావాల్సిన చెడ్డపేరుకు వంద రెట్లు ఎక్కువ డ్యామేజ్ ను తీసుకొస్తుంటాయి. పదమూడేళ్లు అప్రతిహతంగా సాగుతున్న మోడీ సర్కారు ఇప్పుడు అలాంటి ఫేజ్ లోకి అడుగు పెట్టిందా? అన్నది ప్రశ్నగా మారింది. చూస్తుండగానే పేపర్ లీకేజీ ఇష్యూ ఎంతలా పెరిగి పెద్దదై.. చివరకు మోడీ సర్కారుకు ఊపిరి తీసుకోనట్లుగా మారిందో.. చాప కింద నీరు మాదిరి ఈ20 ఇష్యూ అలానే తయారవుతుందన్న వాదన మొదలైంది. ఇంతకూ ఈ "ఇ20" ఏంటి? కొంతకాలం క్రితం ఇ5గా ఉన్నప్పుడు లేని పంచాయితీ.. ఆ తర్వాత ఇ10గామారినప్పుడు లేని రచ్చ.. ఇప్పుడే ఎందుకు ఎక్కువ అవుతోంది? ఈ అంశాన్ని.. దాని కారణంగా రాబోయే రోజుల్లో ఎదురయ్యే సవాళ్లను మోడీ సర్కారు సరిగా అంచనా వేస్తుందా? లేదా? అసలేం జరుగుతోంది? తీసుకోవాల్సిన చర్యలేంటి? సమస్య మూలాలేంటి? అన్న విషయంలోకి వెళితే ఎన్నో అంశాలు తెర మీదకు వస్తాయి. ఇక్కడో విషయాన్ని మీకు చెప్పాలి. ఈ అంశాన్ని వివరించే క్రమంలో లోతైన సాంకేతిక అంశాల్లోకి వెళ్లకుండా.. సూటిగా.. స్పష్టంగా.. ఇట్టే అర్థమయ్యేలా చెప్పే ప్రయత్నం చేస్తాం. దీని కారణంగా అసలు సమస్యను ఇట్టే అర్థం చేసుకునే వీలు కలుగుతుంది. దాదాపు 23 ఏళ్ల క్రితం పెట్రోల్ ను ముడి చమురు నుంచి శుద్ధి చేసి అమ్మేవారు. ఆ తర్వాత సదరు పెట్రోల్ లో ఒక మోతాదులో ఇథనాల్ ను కలిపి అమ్మే ప్రక్రియను తీసుకొచ్చారు. దాన్నే ఇ5 పెట్రోల్ అనేవారు. అంటే.. లీటరు పెట్రోల్ లో 5 శాతం ఇథనాల్ ఉండేలా నిర్ణయం తీసుకున్నారు. పెట్రోల్ లో ఇథనాల్ ను కలపాల్సిన అవసరం ఏంటి? ఎందుకీ నిర్ణయాన్ని తీసుకున్నారు? అన్న ప్రశ్నకు కొన్ని కీలక అంశాలు ఉన్నాయి. అందులో ముఖ్యమైనది.. విలువైన విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేయటం.. కాలుష్యాన్ని తగ్గించటం ద్వారా పర్యావరణానికి మేలు చేయటం.. ఇథనాల్ వినియోగం పెంచటం ద్వారా రైతులకు మేలు చేయటంగా చెప్పాలి. అంతేకాదు.. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరిగినప్పుడు దేశీయంగా ఇంధన లభ్యతను పెంచటమే లక్ష్యంగా 2003లో ఇ5 పెట్రోల్ పేరుతో దీన్ని అమ్మటం మొదలు పెట్టారు. అప్పటి కేంద్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టుగా 9 రాష్ట్రాలు.. నాలుగు కేంద్ర పాలిత ప్రాంతాల్లో 5శాతం ఇథనాల్ కలిపేలా నిర్ణయం తీసుకున్నారు. ఆ తర్వాత నేషనల్ పాలసీ ఆన్ బయో ఫ్యూయల్స్ 2018ని తీసుకొచ్చారు. దీని ప్రకారం 2030 నాటికి పెట్రోల్ లో 20 శాతం ఇథనాల్ ను కలపటమే లక్ష్యంగా పెట్టుకున్నారు. అంటే.. ఇ20 పెట్రోల్ అన్నమాట. ముందుగా అనుకున్న 2030నాటి లక్ష్యాన్ని ఐదేళ్లు ముందుకు జరిపి.. 2025-26 నాటికి దేశ వ్యాప్తంగా 20 శాతం ఇథనాల్ బ్లెండ్లింగ్ పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు ఆరంభంగా 2023లో బెంగళూరులో జరిగిన ఇండియా ఎనర్జీ వీక్ లో ఎంపిక చేసిన 11 రాష్ట్రాల్లోని 84 పెట్రోల్ బంకుల్లో ఈ 'ఇ20' పెట్రోల్ అమ్మకాల్ని అధికారికంగా ప్రారంభించారు. పెట్రోల్ లో ఇథనాల్ బ్లెండింగ్ ఎలా చేస్తారు? అనే దాని కంటే ముందు.. ఇంతకూ ఈ ఇథనాల్ ను ఎలా తయారు చేస్తారు? అన్న విషయంలోకి వెళితే మరింత బాగా విషయాలు అర్థమవుతాయి. ఇథనాల్ ను ప్రధానంగా చెరుకు రసం.. మొలాసిస్.. పాడైన తృణధాన్యాల నుంచి తయారు చేస్తారు. దీని కారణంగా రైతులకు తమ పంట వ్యర్థాలకు సైతం మంచి ధర లభిస్తుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడేందుకు దోహదపడుతుంది. ఇంతకూ పెట్రోల్ లో ఇథనాల్ కలపాలన్న ఆలోచన ఎప్పుడు మొదలైందన్న విషయంలోకి వెళితే 1826లో అమెరికాకు చెందిన శ్యామ్యుయూల్ మోరీ అనే పెద్ద మనిషి ఆల్కహాల్ తో నడిచే ఇంజిన్ ను తయారు చేశారు. 1876లో ఆధునిక ఫోర్ స్ట్రోక్ ఇంజన్ పితామహుడు నికోలస్ ఒట్టో తన ఇంజన్ లో ఇథనాల్ ను ఇంధనంగా వాడారు. కట్ చేస్తే.. 1908లో ప్రపంచంలోనే దిగ్గజ కార్ల తయారీదారు హెన్రీ ఫోర్డ్ తన ప్రసిద్ధ 'మోడల్ టి' కారును పెట్రోల్ తో పాటు ఇథనాల్ రెండింటితోనూ నడిచేలా రూపొందించారు. ఇదే ప్రపంచపు తొలి ఫ్లెక్స్ ఫ్యూయల్ వెహికిల్ గా చెప్పాలి. 1920 - 30లలో పెట్రోల్ లో ఇథనాల్ ను కలపటం ద్వారా ఇంజన్ నాకింగ్ తగ్గించొచ్చన్న ఆలోచన మొదలైంది. అయితే.. అధికారికంగా, చట్టబద్ధమైన నిబంధనలతో ఇథనాల్ బ్లెండింగ్ ను పెద్ద ఎత్తున ప్రారంభించటమే కాదు.. సక్సెస్ చేసిన తొలి దేశంగా బ్రెజిల్ ను చెప్పాలి. ఇందులో భాగంగా 1931లోనే బ్రెజిల్ తన దేశీయ చక్కెర పరిశ్రమను ఆదుకోవటానికి దిగుమతి చేసుకునే పెట్రోల్ లో 5 శాతం ఇథనాల్ కలపటాన్ని తప్పనిసరి చేసింది. మనం ఈ దిశగా అడుగులు వేయటానికి 2003 వరకు పట్టింది. 1973లో ప్రపంచ వ్యాప్తంగా చమురు సంక్షోభం వేళ.. బ్రెజిల్ 1975లో నేషనల్ ఆల్కహాల్ ప్రోగ్రాం ఒకటి షురూ చేసింది. బ్రెజిల్ సైంటిస్టులు కేవలం ఇథనాల్ తో నడిచే వాహనాల్ని.. పెట్రోల్ - ఇథనాల్ ఏ నిష్పత్తిలో ఉన్నా నడిచే ఫ్లెక్స్ ఫ్యూయల్ వాహనాల్ని విజయవంతంగా డెవలప్ చేశారు. ప్రస్తుతం బ్రెజిల్ లో అమ్మే పెట్రోల్ లో కనీసం 27 శాతం ఇథనాల్ అంటే ఇ27 పెట్రోల్ చట్టబద్ధంగా ఉంది.

## వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా నిర్వహించి వ్యర్థాల నుంచే సంపద సృష్టించే దిశగా చర్యలు చేపట్టాలి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ ఆగష్టు 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా అజిత్‌సింగ్‌నగర్‌లోని గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్, ఎంబీపీ స్టేడియం పరిసర ప్రాంతాలు, కొత్త రాజరాజేశ్వరి పేట, సింగనగర్ ప్రాంతాలను విస్తృతంగా పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ, వ్యర్థాల నిర్వహణ, మౌలిక వసతులు, డ్రైనేజీ వ్యవస్థ, ఖాళీ స్థలాల వినియోగం తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌లో నిల్వ ఉన్న వ్యర్థాలను ఎప్పటికప్పుడు తరలించేలా చర్యలు తీసుకోవాలని, వ్యర్థాలు ఎక్కువసేపు నిల్వ ఉండకుండా శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహణ చేపట్టాలని ఆదేశించారు. నగరంలో వ్యర్థాల నిర్వహణను కేవలం సేకరణ, తరలింపుకే పరిమితం కాకుండా, వ్యర్థాల నుండి సంపద అనే భావనతో ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం సింగనగర్ ప్రాంతంలోని ఖాళీ స్థలాలను పరిశీలించిన కమిషనర్, ఆయా స్థలాలను సమర్థవంతంగా వినియోగించుకునేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు జీవనోపాధి కల్పించే ఉద్దేశంతో మెప్మా మార్ట్ ఏర్పాటు చేసుకునేందుకు అనువుగా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. మహిళల స్వయం ఉపాధి, ఆర్థిక సాధికారతకు దోహదపడే విధంగా ఈ ప్రణాళికను త్వరితగతిన అమలు చేయాలని సూచించారు. తదుపరి పాత రాజరాజేశ్వరి పేటలోని సుందరమ్మ దిబ్బ ప్రాంతాన్ని పరిశీలించారు. బుడమేరు కాలువలో కలిసే అవుట్‌ఫాల్ డ్రెయిన్ వద్ద వర్షాకాలంలో నీటి ప్రవాహం సాఫీగా జరిగేలా అవసరమైన బాక్స్ కల్వర్టులు నిర్మాణాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో నీటి నిల్వలు, ముంపు సమస్యలు తలెత్తకుండా శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ పర్యటనలో జోనల్ కమీషనర్ కె. ప్రభుదాస్, ఎస్టేట్ ఆఫీసర్ ఎ. శ్రీధర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గోపాల కృష్ణ మూర్తి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## 56 వ డివిజన్ అధ్యక్షులు శ్యాంసుందర్ ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం



**విజయవాడ పశ్చిమ ఆగష్టు 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 56 వ డివిజనులో బుధవారం ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమం నిర్వహించారు. టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు, పశ్చిమ నియోజకవర్గం ఇంచార్జ్ బుద్దా వెంకన్న ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుద్దా వెంకన్న మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి హయాంలో పెన్షన్ 3000 రూపాయలకు చేరడానికి ఐదు సంవత్సరాల సమయం పట్టిందిచంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా, పవన్ కళ్యాణ్ ఉపముఖ్యమంత్రిగా ఉన్న ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రధాని మోడీ సహకారంతో పెన్షన్ మొత్తాన్ని 4000 రూపాయలకు పెంచిందని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాల ప్రకారం ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సిలిండర్లు మరియు 'తల్లికి వందనం' వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోంది గత ప్రభుత్వం ఇంట్లో ఒక్క బిడ్డను మాత్రమే చదివిస్తామని చెబితే, ప్రస్తుత ప్రభుత్వం ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ సాయం అందిస్తుందన్నారు. నంద్యాలలోని ఒక మైనారిటీ కుటుంబంలో ఉన్న 11 మంది పిల్లలకు డబ్బులు వేశారనిడీఎస్సీ అక్రమాలపై జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న ఆరోపణలకు లోకేష్ బాబు సవాల్ విసిరారని గుర్తు చేశారు. మొత్తం 3,36,307 మంది పాల్గొంటే అందులో 16,347 మందికి ఉద్యోగాలు వచ్చాయన్నారు. ఎక్కడైనా అవినీతి లేదా పక్షపాతం జరిగి ఉంటే జగన్ చర్చకు రావాలి. లోకేష్ బాబు ఈ చర్చ కోసం ఆయన ఎటువంటి సెక్యూరిటీ లేకుండా, ఒంటరిగా రావడానికి కూడా సిద్ధమని ప్రకటించారు. ప్రజలు గత ఎన్నికలలో 151 సీట్ల నుండి కేవలం 11 సీట్లకు పరిమితం చేయడం ద్వారా జగన్ మోహన్ రెడ్డికి బుద్ధి చెప్పారన్నారు. వారి తీరు ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో ఒక్క సీటుకే పరిమితం అవడం ఖాయంకూటమి ఇంటింటికి ప్రచారం కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందికూటమి సంక్షేమం, అభివృద్ధి పనుల పై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ దనేకుల వెంకట సుబ్బారావు, సెక్రెటరీ రియాజ్, సీనియర్ నాయకులు బసవేశ్వర రావు. తిలక్ రామ్ సింగ్. శివ. ఎం ఈశ్వర్. ఎస్ సురేష్, కప్పిరెడ్డి రాజు, షేక్ బడేషా, జి పద్మాకర్ నాయుడు, కే శేషారావు. ఎమ్ దుర్గారావు, షేక్ ఖాసిం, ఏ దుర్గారావు, టి శ్రీనివాస్, ఎన్ దుర్గారావు, కే ప్రవీణ్, దనేకుల నాని, షేక్ ఇస్మాయిల్, డేవిడ్ రాజుల శాంతి, కొసనా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విజయదుర్గా రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో వైభవంగా శాకాంబరీ దేవి అలంకారం





**విజయవాడ పశ్చిమ ఆగష్టు 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ భీమన్నవారి పేటలోని శ్రీ విజయదుర్గా రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో బుధవారం శ్రీ విజయదుర్గాదేవి శాకాంబరీ దేవిగా భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మహిళా భక్తులచే అమ్మవారికి అత్యంత భక్తిశ్రద్ధలతో సారె సమర్పణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సారె సమర్పణ కార్యక్రమాన్ని కోటా నాగేశ్వరరావు రోడ్డులోని శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు చింతలపాటి వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, సహాయ అర్చకులు నాగ వెంకట పవన్ కుమార్ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమం మొత్తం దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించబడిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులుగా గాజుల లక్ష్మణరావు, విజయలక్ష్మి, అశోక్, దీపారాణి, జ్యోతి,మరియు పలువురు మహిళా భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రతి ఒక్కరిపై అమ్మవారి అనుగ్రహం ఎల్లప్పుడూ ఉంటుందని అర్చక స్వాములు ఆశీర్వదించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను దేవస్థాన కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. అలాగే మధ్యాహ్న సమయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

## పీసీఓడీ నివారణకు ఆరోగ్యకర జీవనశైలే మంత్రం

**విద్యార్థినులకు వైద్య నిపుణురాలు డాక్టర్ దుర్గా శ్రీలక్ష్మి సూచన**



**విజయవాడ పశ్చిమ ఆగష్టు 5:(వార్తా ప్రభ ప్రతినిధి)**సమతుల్య ఆహారం, క్రమమైన వ్యాయామం, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం ద్వారా పీసీఓడీ (పాలీసిస్టిక్ ఓవేరియన్ డిసీజ్) వంటి సమస్యలను చాలావరకు నివారించవచ్చని ప్రముఖ ప్రసూతి వైద్యనిపుణురాలు డాక్టర్ దుర్గా శ్రీలక్ష్మి అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల యూజీసీ మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన "స్త్రీల ఆరోగ్య అవగాహన -- పీసీఓడీ, ఋతుక్రమ ఆరోగ్యం" కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రోజూ కనీసం 20 నిమిషాలు వ్యాయామం చేయడం, పౌష్టికాహారంతో పాటు పండ్లు, ఆకుకూరలను ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా హార్మోన్ల సమతుల్యతను కాపాడుకోవచ్చని తెలిపారు. పీసీఓడీ కారణాలు, లక్షణాలు, నివారణ మార్గాలు, చికిత్సపై విద్యార్థినులకు అవగాహన కల్పిస్తూ, ఋతుక్రమ సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో వైద్యులను సంప్రదించాలని సూచించారు. అనంతరం విద్యార్థినులు అడిగిన సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. కృష్ణవేణి మాట్లాడుతూ యుక్తవయస్సు నుంచే ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపడం ప్రతి విద్యార్థినికి అవసరమని, చిన్న సమస్యలను నిర్లక్ష్యం చేయడం వల్ల భవిష్యత్తులో తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో మహిళా అధ్యయన కేంద్రం కన్వీనర్ గౌతమీదేవి, వి.ఎస్. మణి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ షమీమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీయే కార్యాలయంలో ప్రజా దర్బార్ కు అనూహ్య స్పందన

**కూటమి నేతలతో కలిసి వినతులు స్వీకరించిన కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్**



**విజయవాడ పశ్చిమ ఆగష్టు 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో భవానిపురం,ఎన్డీయే కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ లకు ప్రజలనుంచి అనూహ్య స్పందన లభిస్తోంది..కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, మాజీ కార్పొరేటర్లు మహ్మద్ అబ్దుల్ ఖాదర్, పత్తి నాగేశ్వరరావు, గుడివాడ నరేంద్ర రాఘవ, స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ దాడి అప్పారావు, జనసేన నాయకులు పల్లంటి ఆది, పులిచేరి రమేష్, ఏలూరు సాయి శరత్, బీ జే పీ నాయకులు యర్రం శెట్టి విశ్వేశ్వరరావు,రుద్రపాటి వెంకటేష్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.. పశ్చిమ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వారి సమస్యలను తెలిపారు. ప్రభుత్వ పథకాలు, పింఛన్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, వైద్య సహాయం, స్థానిక సమస్యలపై ప్రజలు ప్రత్యేకంగా దరఖాస్తులు అందజేశారు..వచ్చిన వినతులపై ప్రత్యేక దృష్టి సారించి అర్హులకు న్యాయం జరిగేలా ఎమ్మెల్యే సుజనా చౌదరి చర్యలు తీసుకుంటున్నారని కూటమి నేతలు మహ్మద్ అబ్దుల్ ఖాదర్, దాడి అప్పారావు, యర్రం శెట్టి విశ్వేశ్వరరావు తెలిపారు..

## ఏ పీ ఎం ఎస్ డి పి జే ఏ లోగోను ఆవిష్కరించిన మంత్రి కొలుసు పార్థసారథి



**విజయవాడ పశ్చిమ ఆగష్టు 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖమంత్రి కొలుసు పార్థసారథి విజయవాడలోని క్యాంపు కార్యా లయంలో ఆంధ్రప్రదేశ్ మీడియం స్మాల్ డెయిలీ ఓ పీరియాడికల్స్ జర్నలిస్టుల అసోసియేషన్ లోగోను బుధవారం ఆవిష్కరించారు. చిన్న పత్రికల జర్నలిస్టుల సంఘం ఏర్పడిన సందర్భంగా మంత్రి లోగోను ఆవిష్కరించి, సంఘం ఏర్పాటులో కృషి చేసిన వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు పి. హుస్సేన్ ఖాన్, కార్యదర్శి కలిమిశ్రీ చిన్న పత్రికల్లో పని చేస్తున్న జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై మంత్రికి వినతిపత్రం అందజేశారు.

## మైనారిటీల మీద అరెస్టుల పర్వం కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలే

**వైయస్ఆర్సీపీ రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి బాజీ బాబా.**



**విజయవాడ పశ్చిమ ఆగష్టు 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వైయస్సార్సీపి మైనారిటీ నాయకుడు, గుంటూరుమాజీ ఎమ్మెల్యే,ప్రముఖ పొగాక వ్యాపారవేత్త ముస్తఫా మరియు కుమారుడిపై నమోదైనకిడ్నాప్. కేసు పూర్తిగారాజకీయకక్షసాధింపులోభాగమేనని వైఎస్సార్సీపీ కార్యదర్శిమైనారిటీ.బాజీబాబా.ఆరోపించారు. పశ్చిమ నియోజకవర్గం వైఎస్సార్సీపీ మైనారిటీ కార్యాలయంలో పత్రికా ప్రకటన మాట్లాడుతూ, అసలు బాధితులనే నిందితులుగా చిత్రీకరిస్తూ కేసులు నమోదు చేయడం అత్యంత దురదృష్టకరమని విమర్శించారు .వైఎస్ఆర్సిపి మైనారిటీ నాయకుడు ముస్తఫా మరియు వారికుటుంబ సభ్యులు శాంతియుత స్వభావం కలిగిన వారని, గత 25 సంవత్సరాలుగా ప్రజా జీవితంలో, రాజకీయాల్లో ప్రజలకు సేవ చేస్తూ మంచి పేరు సంపాదించుకున్న కుటుంబాన్ని ఇలాంటి తప్పుడుకేసులో ఇరికించడం ఎంతవరకు సమం జసమని ప్రశ్నించారు. సాధారణ వ్యాపార వివాదానికి రాజకీయ రంగు పులిమి తప్పుడు ప్రచారం చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. రాష్ట్రంలో మైనారిటీలు వైఎస్సార్సీపీకి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మద్దతుగా రోజురోజుకూ పెరుగుతున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక దానిని అడ్డుకోవాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం చౌకబారు రాజకీయాలకు పాల్పడుతోందని బాజీ బాబా ఆరోపించారు. ఇలాంటి రాజకీయ కుట్రలకు వైఎస్సార్సీపీ భయపడదని ప్రజల అండతో నిజం న్యాయం కోసం చట్టపరంగా మరియు ప్రజాస్వామ్యబద్ధంగా వైఎస్ఆర్సిపి చివరి వరకుపోరాటం కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.

## భక్తిశ్రద్ధలతో టెండర్ ఏజైల్ సెక్యూరిటీ సిబ్బంది, ఆషాఢ సారె సమర్పణ





**విజయవాడ పశ్చిమ ఆగష్టు 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎజైల్ టెండర్ సెక్యూరిటీ సిబ్బంది ఆషాఢ మాసం సందర్భంగా బుధవారం ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, కార్యనిర్వహణాధికారి (ఈఓ) వి.కె. సీనా నాయక్ దంపతులు ఘనంగా ఆషాఢ సారెను సమర్పించారు. ఉదయం 10:00 గంటలకు చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈఓ వి.కె. సీనా నాయక్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా ఈఓ సీనా నాయక్ చైర్మన్ రాధాకృష్ణతో కలిసి జమ్మిదొడ్డి అమ్మవారి విగ్రహము వద్ద సాంప్రదాయబద్ధంగా కొబ్బరికాయలు కొట్టి పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం సారెగా చీరను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారులు (ఏఈఓ) రమేష్, సెక్యూరిటీ ఇన్చార్జ్ సూపర్వైజర్లు మరియు సెక్యూరిటీ గార్డులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఆలయ భద్రత కాపాడటంలో వీరి సేవలు కీలకం అని అధికారులు తెలిపారు. ఈ ఆలయ అధికారులు సంబంధిత శాఖ సిబ్బంది, సూపర్ వైజర్లు మరియు పెద్ద సంఖ్యలో సిబ్బంది పాల్గొన్నారు.

## 22 వ,రోజు ఆషాడ సారె తెచ్చిన 44 ఆషాడ సారె బృందాలు





**విజయవాడ పశ్చిమ ఆగష్టు 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ కనకదుర్గమ్మ వారిని ఇంటి ఇలవేల్పుగా, ఆడపడుచుగా భావిస్తూ పసుపు, కుంకుమలు, గాజులు, చీర,సారెలతో ఇంద్ర కీలాద్రికి తరలి వచ్చిన భక్తులు. ఆషాఢ సారె 22వ రోజు బుధవారం శ్రీ కనకదుర్గమ్మ సన్నిధిలో మహిళల రద్దీ విశేషంగా పెరిగింది. సాయంత్రం 5 గంటల వరకు 44 సారె బృందాలు రాగా, సదరు బృందాలలో 18904 మంది భక్తులు సారె సమర్పణకు వచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా పలు కుల సంఘాలు, ఉద్యోగ సంఘాలు, కాలనీల నుండి మహిళలు పెద్ద ఎత్తున విచ్చేసారు. సారె బృందాలకు ఉచిత దర్శనం,ఆశీర్వచనం ఏర్పాటు చేయడమైనది. చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో వికె శీనా నాయక్ సారె బృందాలతో కలిసి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం వరకు భక్తుల రద్దీ కొనసాగింది.

## అమ్మ చెప్పిన సుభాషితాలు



ఉండవద్దు గర్వంతో  
అనునిత్యం కోపంతో  
కోల్పోతావు ఆనందము  
విడిపోవును అనుబంధము  
బ్రతుకవద్దు మోసంతో  
క్రుంగవద్దు బాధలతో  
నాశనమగును జీవితము  
కన్పించును యమలోకము  
రగులవద్దు అసూయతో  
మాడవద్దు వైరంతో  
అభాసుపాలు కావొద్దు  
నీచమైన గుణాలతో  
ఉండాలి ధైర్యంతో  
బ్రతకాలి జ్ఞానంతో  
చిరునవ్వులు చిందిస్తూ  
అనురాగాలు వర్షిస్తూ

**-గద్వాల సోమన్న,**

ఎమ్మిగనూరు,  
సెల్ :9966414580

# పొగాకు రైతులకు అన్ని విధాలుగా కూటమి ప్రభుత్వ అండ

- జగన్ హయాంలో రైతులు తీవ్రంగా నష్టపోయారు... కూటమి ప్రభుత్వం వచ్చాక రైతుకు భరోసా కల్పిస్తున్నాం
- రైతు సంక్షేమమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం - మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

**ఆత్మకూరు ఆగస్టు 05 (వార్తప్రభ)** పొగాకు రైతులను అన్ని విధాలుగా ఆదుకోవడం వారికి గిట్టుబాటు ధర కల్పించడం మార్కెట్‌లో ఎలాంటి ప్రతికూల పరిస్థితులు ఎదురైనా రైతులను ఒంటరిగా వదిలిపెట్టకుండా అండగా నిలవడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో పొగాకు రైతులు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యారని మార్కెట్‌లో ధరలు కుప్పకూలినా ప్రభుత్వం స్పందించలేదని విమర్శించారు. రైతులకు మద్దతుగా కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేయడంలోనూ టొబాకో బోర్డుతో కలిసి పనిచేయడంలోనూ గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవతో కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరిపి రైతుల సమస్యల పరిష్కారానికి అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. మార్కెట్‌లో రైతులు నష్టపోకుండా ధరల స్థిరీకరణకు చర్యలు చేపట్టడమే కాకుండా ధర లోటు భర్తీ, వడ్డీలేని రుణాలు ప్రోత్సాహకాలు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో భారీ ఆర్థిక భద్రత కల్పించామని పేర్కొన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కోట్ల కిలోల పొగాకును కొనుగోలు చేసే చర్యలు చేపట్టామని బ్రైట్ మీడియం లో-గ్రేడ్ పొగాకుకు గిట్టుబాటు ధరలు దక్కేలా వ్యాపార సంస్థలతో ప్రభుత్వం నేరుగా చర్చించి రైతుల ప్రయోజనాలను కాపాడిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర వాణిజ్య శాఖకు లేఖ రాసి పొగాకు రైతులకు న్యాయం చేయాలని కోరడంతో పాటు మార్కెట్‌లో కిలో ధర రూ. 200 కంటే తగ్గకూడదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. వేలం కేంద్రాల్లో "నో బిడ్", "లో బిడ్" వంటి పరిస్థితులు తలెత్తకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నామని రైతులు తీసుకొచ్చిన పంటను కంపెనీలు తప్పనిసరిగా కొనుగోలు చేయాల్సిందేనని ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు. అనధికారిక



కొనుగోళ్లు జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో కూడా రైతులకు అండగా నిలిచిన చరిత్ర ఉందన్నారు. పొగాకు ధరలు పడిపోయిన సందర్భాల్లో కేంద్ర ప్రభుత్వంతో చర్చించి గిట్టుబాటు ధరలు కల్పించడం మద్దతు ధర అందించడం రైతుల రుణమాఫీ అన్నదాత సుఖీభవ ప్రకృతి వ్యవసాయం ప్రోత్సాహం మధ్యవర్తుల దోపిడీ తగ్గించే చర్యలు వంటి ఎన్నో రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని గుర్తు చేశారు. వైఎస్సార్‌సీపీ పాలనలో మాత్రం బర్లీ పొగాకు రైతులు తీవ్రంగా నష్టపోయారని ధరలు పతనమైనా ప్రభుత్వం స్పందించలేదని మార్క్‌ఫెడ్ ద్వారా పరిమిత కొనుగోళ్లకే పరిమితమైందని స్టోరేజ్ ప్రాసెసింగ్ సదుపాయాలు కల్పించలేదని ప్రకృతి విపత్తుల వల్ల నష్టపోయిన రైతులకు తగిన పరిహారం అందించలేదని మంత్రి విమర్శించారు. రైతులు ఆందోళనలు చేసినా ప్రభుత్వం పట్టించుకోలేదని టొబాకో బోర్డు కేంద్ర ప్రభుత్వంతో కనీస సమన్వయం కూడా చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హెచ్‌డీ బర్లీ పొగాకుకు కనీస మద్దతు ధర నిర్ణయించడం కంపెనీల ద్వారా భారీ ఎత్తున కొనుగోళ్లు జరిగేలా చర్యలు తీసుకోవడం కొనుగోళ్లను పర్యవేక్షించేందుకు ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం అవసరమైతే ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేస్తామని ప్రకటించడం వంటి నిర్ణయాలతో రైతులకు పూర్తి భరోసా కల్పించామని తెలిపారు. అదేవిధంగా వడ్డీలేని రుణాలు మారటోరియం తక్కువ నాణ్యత గల పొగాకుకు కిలోకు రూ. 10 ప్రోత్సాహకం రూ. 100 కోట్ల ప్రత్యేక ఆర్థిక సాయం అధిక సాగును నియంత్రించే చర్యలు, ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహం ఎగుమతి అవకాశాల విస్తరణ వంటి చర్యల ద్వారా రైతుల ఆదాయం పెంచేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. రాష్ట్రంలో పొగాకు రైతుల సంక్షేమమే ప్రభుత్వ అత్యున్నత ప్రాధాన్యమని రైతుల ప్రయోజనాల విషయంలో ఎక్కడా రాజీపడబోమని మంత్రి ఆనం స్పష్టం చేశారు. ప్రస్తుత సంక్షోభాన్ని మాత్రమే కాకుండా భవిష్యత్తులో కూడా రైతులకు గిట్టుబాటు ధర లభించేలా శాశ్వత విధానాలను రూపొందిస్తున్నామని చెప్పారు. పొగాకు రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మీ కష్టాన్ని ఈ ప్రభుత్వం అర్థం చేసుకుంది. మార్కెట్‌లో ఎలాంటి పరిస్థితులు వచ్చినా ప్రతి పొగాకు రైతుకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది. రైతు ప్రయోజనాల పరిరక్షణలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుంది అని భరోసా ఇచ్చారు.

## పరిశోధన ద్వారా బోధనలో నాణ్యత



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 05: (వార్తా ప్రభ ప్రతినిధి)**నిరంతర పరిశోధన, అధ్యయనం ద్వారా అధ్యాపకులు తమ బోధనలో మరింత వినూత్నత, నాణ్యత తీసుకురావటం సాధ్యమవుతుందని కెబిఎన్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ టి.శ్రీనివాసు అన్నారు. ఆ కళాశాల రీసెర్చ్ సెంటర్ విద్యార్థిని కె.సజిని మచిలీపట్నంలోని కృష్ణా యూనివర్శిటీ నుంచి కెమిస్ట్రీ విభాగంలో డాక్టరేట్ పొందిన సందర్భంగా బుధవారం కళాశాలలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. శ్రీనివాసు మాట్లాడుతూ తమ కళాశాల రీసెర్చ్ సెంటర్ ద్వారా తొలిసారిగా పిహెచ్డి పట్టా అందుకున్న విద్యార్థిని సజిని అన్నారు. పరిశోధనలకు అవసరమైన అన్ని ఉత్తమ సౌకర్యాలు, జాతీయ స్థాయి నాణ్యత కలిగిన ప్రయోగశాలలు తమ కళాశాలలో ఉన్నాయన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ సునిశిత పరిశీలనా దృష్టి, నిరంతర పరిశోధనా దృక్పథం సజినికి ఉందన్నారు. హిందూ హై స్కూల్స్ పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయణరావు, కెబిఎన్ కళాశాల రీసెర్చ్ విభాగం డైరెక్టర్ డాక్టర్ కె.కిరణ్ కుమార్, కో డైరెక్టర్ డాక్టర్ కె.సాయికృష్ణ సజినిని అభినందించి, సత్కరించారు.

## తల్లిపాలతో బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుంది

**ప్రభుత్వ వైద్యాధికారిని సయ్యద్ ఫర్హీన్**



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 05(వార్తా ప్రభ ప్రతినిధి):**తల్లిపాలతో బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, పిల్లలకు తల్లిపాలు అమృతంతో సమానమని అన్నారు ఇబ్రహీంపట్నం ప్రభుత్వ వైద్య అధికారిని సయ్యద్ ఫర్హీన్. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఇబ్రహీంపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డా. సయ్యద్ ఫర్హీన్ మాట్లాడుతూ పుట్టిన శిశువుకు మొదటి ఆరు నెలలు పూర్తిగా తల్లిపాలు మాత్రమే ఇవ్వడం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఆరు నెలల తరువాత పోషకాహారం ప్రారంభించినప్పటికీ, రెండేళ్ల వయస్సు వరకు తల్లిపాలను కొనసాగించాలని సూచించారు. చిన్నారులకు చక్కెర అధికంగా ఉండే ఆహార పదార్థాలను ఇవ్వకుండా ఉండాలని, పరిపూర్ణక ఆహారంలో చిరుధాన్యాలు చేర్చడం ద్వారా పిల్లల ఎదుగుదల, పోషకాహారం మరియు ఆరోగ్యం మెరుగుపడుతుందని వివరించారు. తల్లిపాల ప్రాముఖ్యత, శిశు పోషణ మరియు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై బాలింతలకు, గర్భిణీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నిమ్రా ఫార్మసీ ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

## కృష్ణా డీసీసీబి కి రాష్ట్రస్థాయి అత్యున్నత గుర్తింపు.

**ఆప్కాబ్ ఫార్మేషన్ డే వేడుకల్లో 'రికగ్నిషన్ ఆఫ్ ఎక్సలెన్స్' అవార్డు.**



**మచిలీపట్నం, ఆగస్టు 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య ఆడిటోరియంలో బుధవారం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంక్ (ఆప్కాబ్) ఫార్మేషన్ డే వేడుకల్లో కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (కృష్ణా డిసిసిబి) ప్రతిష్ఠాత్మక "రికగ్నిషన్ ఆఫ్ ఎక్సలెన్స్" అవార్డును అందుకుంది. 2025--26 ఆర్థిక సంవత్సరంలో 15,000 రూపాయల కోట్లకు పైగా వ్యాపార పరిమాణం నమోదు చేసి అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు ఈ అరుదైన గౌరవం కృష్ణా డీసీసీ బ్యాంక్‌కు దక్కింది. రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్ (ఆర్ సి ఎస్) సహకార శాఖ కార్యదర్శి బాబు.ఏ, ఐఏఎస్, ఆప్కాబ్ చైర్మన్ గన్నె వీరాంజనేయులు, ఆప్కాబ్ మేనేజింగ్ డైరెక్టర్ వి. రామకృష్ణ చేతుల మీదుగా కృష్ణా డీసీసీ బ్యాంక్ చైర్మన్, మాజీ మంత్రి నెట్టెం రఘురాం ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా నెట్టెం రఘురాం మాట్లాడుతూ, ఈ పురస్కారం డైరెక్టర్ల మండలి, సీఈఓ, అధికారులు, ఉద్యోగులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పిఎసిఎస్) ప్రతినిధులు, సభ్య రైతుల సమిష్టి కృషికి దక్కిన గుర్తింపుగా అభివర్ణించారు. రైతులకు మరింత మెరుగైన, పారదర్శకమైన, సాంకేతికత ఆధారిత బ్యాంకింగ్ సేవలను అందిస్తూ సహకార బ్యాంకింగ్ రంగంలో కృష్ణా డీసీసీ బ్యాంక్‌ను దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు కృషి కొనసాగిస్తామని తెలిపారు. ఈ అవార్డు కృష్ణా డీసీసీ బ్యాంక్ సేవల నాణ్యతకు, ఆర్థిక క్రమశిక్షణకు, రైతు సంక్షేమానికి అందిస్తున్న ప్రాధాన్యానికి నిదర్శనమని పలువురు అభిప్రాయపడ్డారు. సహకార రంగంలో వినూత్న కార్యక్రమాలు, డిజిటల్ సేవల విస్తరణ, రైతు కేంద్రిత బ్యాంకింగ్ విధానాల అమలుతో బ్యాంక్ రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని 13 జిల్లాల డీసీసీ బ్యాంకుల చైర్మన్లు, కృష్ణా డీసీసీ బ్యాంక్ సీఈఓ శ్యామ్ మనోహర్, బ్యాంకు ఉన్నతాధికారులు, అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భర్తలో భార్య సగం... దొంగతనంలోనూ భర్తకు అండగా నిలిచిన భార్య!

- సహాయం కోసం వెళ్లి... ఇంటికే కన్నం వేసిన దంపతులు
- సీసీఎస్ పోలీసుల చాకచక్యానికి చిక్కిన నిందితులు.

**మచిలీపట్నం ఆగస్టు 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**"భర్తలో భార్య సగం" అనే సామెతను అక్షరాలా నిజం చేసిన ఓ దంపతులు, సహాయం కోసం వెళ్లిన పరిచయస్తుడి ఇంటికే కన్నం వేసి చివరకు పోలీసుల వలలో చిక్కారు. పెళ్లి సమయంలో చెప్పే "ధర్మేచ, అర్థేచ, కామేచ, మోక్షేచ, నాతిచరామి" అనే ప్రమాణం చేశాడు భర్త, ల. జీవితంలోని ప్రతి విషయంలో భర్తకు తోడుగా ఉంటానని వేదమంత్రాలు సాక్షిగా మాటిచ్చిన భార్య, భర్త చేసిన దొంగతనంలోనూ భాగస్వామిగా మారింది. మచిలీపట్నం గాంధీనగర్‌లో యాకోబు అనే వ్యక్తి నివాసముంటున్నాడు. గుడ్లవల్లేరుకు చెందిన చుక్క వీరబాబు, శ్రీలత దంపతులు ఇటీవల సహాయం కోసం ఆయన ఇంటికి వెళ్లారు. ఇంట్లో ఎవరూ లేకపోవడం గమనించిన వారు క్షణాల్లో దురాలోచనకు లోనై, సహాయం కోసం వచ్చిన ఇంటికే కన్నం వేయాలని నిర్ణయించుకున్నారు. పథకం ప్రకారం ఇంట్లోకి చొరబడిన దంపతులు బీరువాను తెరిచి సుమారు 105 గ్రాముల బంగారు ఆభరణాలు, కొంత నగదును అపహరించి అక్కడి నుంచి పరారయ్యారు. బాధితుడు చిలకలపూడి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసిన పోలీసులు, దర్యాప్తును సీసీఎస్‌కు అప్పగించారు. కేసును సవాల్‌గా తీసుకున్న సీసీఎస్ పోలీసులు సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజీలను నిశితంగా పరిశీలించారు. దొంగతనం సమయంలో ఎలాంటి ఆధారాలు మిగలకుండా నిందితులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించారు. సెల్‌ఫోన్లు ఉపయోగించకుండా, తమ కదలికలకు



సంబంధించిన ఎలాంటి క్లూలు వదలకుండా జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ పోలీసుల డేగకన్ను నుంచి తప్పించుకోలేకపోయారు. సాంకేతిక విశ్లేషణ, సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా గుడ్లవల్లేరుకు చెందిన నిందితులను సీసీఎస్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి దాదాపు 100 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. దొంగతనం పై నిర్వహించిన విలేకరుల సమావేశం లో డీఎస్పీ శ్రీనివాసరావు గుడ్లవల్లేరు మండలం వెలుతురిమి గ్రామానికి చెందిన నిందితులు చుక్క వీరబాబు, చుక్క శ్రీలత, చుక్క వెంకటేశ్వరరావులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచిన అనంతరం రిమాండ్‌కు తరలించామన్నారు. ఈ కార్యక్రమంలో చిలకలపూడి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అబ్దుల్ నబీ, సీసీఎస్ ఎస్ఐ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యవర్తిత్వంతో వేగంగా కేసుల పరిష్కారం

**మీడియేషన్ ఫర్ నేషన్ 3.0' అవగాహన ర్యాలీలో జిల్లా జడ్జి గోపి పిలుపు.**

**మచిలీపట్నం ఆగస్టు 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జాతీయ లీగల్ సర్వీసెస్ అథారిటీ, న్యూఢిల్లీ, రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ, అమరావతి సంయుక్త ఆధ్వర్యంలో "మీడియేషన్ ఫర్ నేషన్ 3.0" కార్యక్రమంలో భాగంగా బుధవారం మచిలీపట్నంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కృష్ణా జిల్లా జడ్జి గుట్టల గోపి ఆధ్వర్యంలో జిల్లా కోర్టు నుంచి సాయిబాబా సెంటర్ వరకు న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది, పోలీసు సిబ్బంది, కక్షిదారులు ర్యాలీలో పాల్గొని అనంతరం మానవహారం నిర్వహించారు. జిల్లా జడ్జి గోపి మాట్లాడుతూ, దేశంలో పెండింగ్‌లో ఉన్న కేసుల సంఖ్యను తగ్గించేందుకు మధ్యవర్తిత్వ విధానం సమర్థవంతమైన మార్గమని అన్నారు. మీడియేషన్ ద్వారా కేసులు పరిష్కరించుకుంటే ఉభయ పక్షాలకు ప్రయోజనం చేకూరడంతో పాటు భవిష్యత్తులో వివాదాలకు అవకాశం ఉండదన్నారు. కృష్ణా జిల్లాలో ప్రత్యేక శిక్షణ పొందిన 99 మంది మీడియేటర్ల సేవలతో వందలాది కేసులు పరిష్కారమవుతున్నాయని తెలిపారు. మచిలీపట్నంలోని న్యాయ సేవా సదన్‌లో మీడియేషన్ సెంటర్ నిరంతరం పనిచేస్తోందని, అక్కడ అందించే సేవలు పూర్తిగా ఉచితమని చెప్పారు. మీడియేషన్ ద్వారా



ప్రజలకు సమయం, ధనం ఆదా అవుతుందని పేర్కొన్నారు. అనంతరం జిల్లా కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియేషన్ అవేర్‌నెస్ సెంటర్ను జిల్లా జడ్జి ప్రారంభించారు. కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జిలు, సివిల్ జడ్జిలు, లోక్ అదాలత్ ప్రతినిధులు, న్యాయ సేవాధికార సంస్థ అధికారులు, బార్ అసోసియేషన్ ప్రతినిధులు, న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, న్యాయశాఖ సిబ్బంది, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు అమృతం తో సమానం



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 05(వార్తా ప్రభ ప్రతినిధి):** తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని, పుట్టిన వెంటనే పిల్లలకు తల్లిపాలు అందించాలని సూచించారు సిడిపిఓ పుష్పలత. ఇబ్రహీంపట్నం మండల కార్యాలయంలో మైలవరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో తల్లిపాల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఆగస్టు 1 నుండి ఏడి వరకు ప్రపంచ తల్లిని పాల వారోత్సవాలుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సుస్థిరమైన ఆరంభానికి తల్లిపాలు ప్రతీక ఇప్పటికీ అమలులో ఉన్న విధానాలను మరింత బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. తల్లిపాలు బిడ్డకు మొదటి టీకా లాగా పనిచేసి వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, తల్లిపాలు ఇవ్వడం వల్ల బాలింతలకు బ్రెస్ట్ క్యాన్సర్, గర్భాశయ కాన్సర్ వచ్చేఅవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ ప్రేమ్ చంద్, సెక్టర్ సూపర్వైజర్లు మాధవి, శివకుమారి, విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్ ప్రతినిధి దివ్యశ్రీ, ఇంచార్జ్ ఎంపీడీవో, అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

**10 లక్షల రూపాయలతో పైప్లైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు**



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 05(వార్తా ప్రభ ప్రతినిధి):**కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎన్‌టీఆర్ హౌసింగ్ కాలనీలో నూతనంగా పైప్ లైన్ నిర్మాణంతో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు. బుధవారం నాడు రూ. 10 లక్షల నిధులతో మంచినీటి పైప్‌లైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు చైర్మన్. కొబ్బరికాయ కొట్టి భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆదేశాలతో మున్సిపాలిటీలో సమస్యలు పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఎన్టీఆర్ కాలనీలో మంచినీటి సమస్యకు పరిష్కరించే విధంగా పైప్ లైన్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. త్వరలో అన్ని ప్రాంతాలలో నూతన పైప్లైన్లు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాసరావు, ఏ ఈ మోస్మి గనియా, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బాలాజీ, క్లస్టర్ ఇన్చార్జులు చనుమోలు నారాయణరావు, చుట్టుకుదురు వాసు, కౌన్సిలర్ మైలా సైదులు, మేడా శ్రీను, బసవ ఉమా స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 30 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే



**కంకిపాడు, ఆగస్టు 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పేదల ప్రాణాలను కాపాడే ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం నిలుస్తోందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ ఎఫ్) ద్వారా వేలాది కుటుంబాలకు ఆర్థిక భరోసా అందుతోందని పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ తెలిపారు. తాడిగడప మున్సిపాలిటీ, పోరంకి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సుమారు 30 మంది లబ్ధిదారులకు రూ. 25 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పంపిణీ చేశారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వంలో పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి అందని ద్రాక్షగా మారిందని, వైద్య ఖర్చుల కోసం ప్రజలు అప్పుల పాలై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు, అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి పూర్తిగా మారిందని, ఇప్పుడు వైద్యం పూర్తయ్యాక మాత్రమే కాకుండా చికిత్స ప్రారంభానికి ముందే ఎల్ వో సి (ముందస్తు అనుమతి పత్రాలు) మంజూరు చేసి పేదలకు సకాలంలో వైద్యం అందేలా చర్యలు తీసుకుంటోందన్నారు, ప్రతిరోజూ కార్యాలయం ద్వారా అర్హులైన బాధితులకు ఎల్ఓసీలు, చెక్కులు అందిస్తున్నామని తెలిపారు. గత రెండేళ్లలోనే పెనమలూరు నియోజకవర్గానికి రూ. 22 కోట్లకు పైగా సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించి వేలాది కుటుంబాలకు అండగా నిలిచామని వెల్లడించారు, పేదల ఆరోగ్యం విషయంలో కూటమి ప్రభుత్వం మానవతా దృక్పథంతో పనిచేస్తోందని, ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు... రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమానంగా ముందుకు తీసుకెళ్తున్నామని, పెట్టుబడులు, పరిశ్రమలు, మౌలిక సదుపాయాల అభివృద్ధితో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రజలు అసత్య ప్రచారాలను నమ్మకుండా, నిజంగా పని చేసి ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చే కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## చైత్రదీపిక కు మునిసిపల్ కమీషనర్ హెచ్. ఎం. ధ్యానచంద్ర అభినందనలు:



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అంతర్జాతీయ ఐస్ మరియు రోలర్ స్కేటర్ పెదిరెడ్ల చైత్ర దీపిక వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్రను బుధ వారం మర్యాదపూర్వకంగా కలిశారు. వీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో కలి సిన ఆమెను కమిషనర్ అభినందించారు. ఈ సంద ర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ చైత్ర దీపిక భారతదేశం తరపున థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్ నగరంలో 2026 జూలై 19 నుండి 25 వరకు నిర్వహించిన ఇంటర్నేషనల్ స్కేటింగ్ యూనియన్ (ఐ ఎస్ యూ) సింక్రో9 డెవలప్‌మెంట్ క్యాంప్‌లో విజయవంతంగా పాల్గొని, ఐ ఎస్ యూ సర్టిఫికేషన్ను సాధించటం అభి నందనీయమన్నారు. ఈ సర్టిఫికేట్ ద్వారా ఆమె అంతర్జాతీయ స్థాయి అభివృద్ధి శిబిరంలో పాల్గొన్నట్లు అధికారికంగా ధృవీకరించబడింది. ప్రపంచంలోని పలు దేశాల నుంచి ఎంపికైన ప్రతిభావంతులైన యువ స్కేటర్లకు ఈ శిక్షణా శిబిరంలో అంతర్జాతీయ స్థాయి కోచ్‌లు, సాంకేతిక నిపుణులు ప్రత్యేక శిక్షణ అందించారు. ఈ ప్రతిష్ఠాత్మక శిబిరానికి ఎంపిక కావడం, విజయవంతంగా పూర్తి చేయడం చైత్ర దీపిక ప్రతిభకు, కృషికి, అంతర్జాతీయ స్థాయిలో ఆమె సాధిస్తున్న గుర్తింపుకు నిదర్శనం. ఈ అంతర్జాతీయ సర్టిఫికేషన్ ఆమె క్రీడా జీవితంలో మరో విశిష్ట మైలురాయిగా నిలిచింది.

## శభాష్ మహమ్మద్ ఆజాద్

### ఎమ్మెల్యే శ్రీ రాం రాజగోపాల్ తాతయ్య అభినందన



**పెనుగంచిప్రోలు,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా 171 వార్డ్ కన్వీనర్ మహమ్మద్ అజాద్ పై టి.డి.పి. యాప్ ద్వారా 551 కుటుంబ సభ్యులను అతి తక్కువ సమయంలో పూర్తి చేసినందుకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య మహమ్మద్ ఆజాద్ ను శాలువాతో సత్కరించినారు. కో కన్వీనర్ చింతల పాండవులు ను కూడా శాలువతో సత్కరించినారు . ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు కర్ల వెంకటనారాయణ,నీటి సంఘం అధ్యక్షులు కర్ల నాగేశ్వరరావు కాబోయే దేవస్థానం చైర్మన్ చుంచు రమేష్ బాబు, మాజీ జెడ్పిటిసి గజ్జి కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు, మాదినేని వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు..

## శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి జగ్గయ్యపేట మహిళలు ఆషాడ మాసం సారె సమర్పణ



**పెనుగంచిప్రోలు,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి బుధవారం జగ్గయ్యపేట గ్రామ మహిళలు ఆషాఢ మాసం సందర్భంగా భక్తిశ్రద్ధలతో సారె సమర్పించారు.వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికి సారెను అమ్మవారికి అందజేశారు,అనంతరం సారె తీసుకువచ్చిన వారికి వేద పండితుల ఆశీర్వచనం, అన్నప్రసాదం అందజేశారు, ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో జంగం శ్రీనివాసరావు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బద్దుల కృష్ణమోహన్, నవీన్, దేవస్థానం చైర్మన్ చుంచు రమేష్ బాబు, దేవస్థానం మాజీ చైర్మన్ వాసిరెడ్డి బెనర్జీ, బొజ్జ సౌమ్య, తన్నీరు సుధారాణి, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం-కూనసాని చిన్న



**కృత్తివెన్ను,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** రెండేళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం కార్యక్రమంలో భాగంగా బుధవారం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు కృత్తివెన్ను మండలం చెరుకుమిల్లి పంచాయతీ పరిధిలో నీ సముద్ర తీర గ్రామం ఉప్పులూరు భూత్ 200 (198) గా కాలనీ లో మూడవ రోజు డోర్ టు డోర్ కార్యక్రమం లో భాగంగా ప్రతి ఇంటిని సందర్శించి కూటమి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పాలనను వివరిస్తూ కరపత్రాలు పంచారు ఈ కార్యక్రమం లో గ్రామ పార్టీ అధ్యక్షులు పట్టపు నాగుల మీరా జిల్లా అధికార ప్రతినిధి కూనసాని చిన్నా కార్యదర్శి నరాల తాత బాబు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న తల్లిపాల వారోత్సవాలు..



**గుడివాడ,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** ఈనెల 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలలో భాగంగా శ్రీ రాంపురం, తొమ్మిదవ (9)వ వార్డు అంగన్‌వాడి సెంటర్‌లలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గర్భవతులు, బాలింతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తల్లిపాల ప్రాముఖ్యత, ముఖ్యంగా ముర్రి పాలు గురించి వివరించడం జరిగింది. అలాగే తల్లులకు, బిడ్డకు పాలు ఇచ్చే విధానంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేయడం జరిగింది. గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, పాల్గొనడం జరగింది. అంగన్‌వాడీ కార్యకర్తలు పి.నాగమణి, వై.రేవతి, అంగన్‌వాడి ఆయాలు జె.శిరీష, ఏ.విజయ, ఏఎన్ఎం దేవకీ, ఆశలు కుసుమ, లీలావతి, లక్ష్మీప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## పెద విరివాడ చెన్నకేశవ స్వామి దేవస్థానం చెరువు బహిరంగ వేలం

### ఆగస్టు 6న వేలం పాట.. 3 సంవత్సరాల లీజు..

**గుడివాడ,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా, నందివాడ మండలం పెద విరివాడ గ్రామంలోని శ్రీ చెన్నకేశవ స్వామివారి దేవస్థానానికి చెందిన చేపల చెరువును 3 సంవత్సరాల కాలపరిమితికి బహిరంగ వేలంలో లీజుకు ఇవ్వనున్నట్లు శ్రీ చెన్నకేశవ స్వామి వారి కార్యనిర్వహణాధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

**వేలం వివరాలు.. :** నందివాడ మండలం ఇలపర్రు గ్రామంలోని రీ సర్వే నెం : 230/1లో య : 01 -41 సెంట్ల విస్తీర్ణం గల చేపల చెరువును లీజుకు ఇవ్వనున్నారు. ఈ బహిరంగ వేలంపాట తేది : 06-08-2026 గురువారం ఉదయం 12 గంటలకు పెద విరివాడ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ చెన్నకేశవ స్వామివారి దేవస్థానం వద్ద జరుగుతుంది. డిపార్ట్‌మెంట్ అధికారుల సమక్షంలో వేలం నిర్వహించబడుతుంది.

**షరతులు.. :** వేలంలో పాల్గొనదలచిన ఆసక్తిగల వారు రూ|| 10,000/- లను ప్రథమ ధరావత్తుగా చెల్లించి పాటలో పాల్గొనవలసి ఉంటుంది. వేలం ప్రారంభానికి ముందుగా పాటకు సంబంధించిన పూర్తి షరతులు చదివి వినిపించబడతాయనీ సదరు ప్రకటనలో తెలియజేశారు.

## పూర్తిస్థాయి రుణమాఫీ చేయడానికి నేను టాటా, బిర్లాను కాదు !

- కేంద్ర, రాష్ట్రల సహాయంతో టిడ్కో గృహల రుణామాపికి ప్రత్నిస్తా..
- చదువు లేని వాడికి డియస్సీ గుర్చి ఏమి తెలుసు.. ఎమ్మెల్యే..



**గుడివాడ,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** టిడ్కో గృహాల పూర్తిస్థాయి రుణామాఫి చేయడానికి నేను టాటా, బిర్లా, మెగా కంపెనీ లాంటి వ్యక్తిని కాదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వల సహాయంతో రుణామాఫి కోసం ప్రయత్నిస్తున్నాని, టిడ్కో గృహ లబ్ధిదారులు బ్యాంక్‌లకు కట్టవలసిన ఇఎంఏలను కట్టాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము స్పష్టం చేశారు. గత 2సం॥ల నుండి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తన సొంత డబ్బుతో టిడ్కో గృహాల రుణాలు మాఫి చేస్తాన్న హామి నెరవెర్చ లేదని తెలిపారు. దీంతో కొంత కాలంగా రుణామాఫి కోసం ఎదరుచూస్తున టిడ్కో లబ్ధిదారుల ఆశలు అడిఅశాలయ్యాయి. బుధవారం స్థానిక 11 వార్డులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మట్లాడుతూ మెగా డీఎస్సీ, భోగాపురం ఎయిర్పోర్ట్ పై కొడాలి నాని చేసిన ఆరోపణలకు ఎమ్మెల్యే రాము ఘాటుగా స్పందించారు. చదువుకోని మూర్ఖులకు డీఎస్సీ విలువ ఏం తెలుస్తుందన్నారు. బ్రిడ్జ్ గేమ్ అంటే వాళ్ల మూడు ముక్కలాట, పేకాట కాదు. ఇది మైండ్‌తో ఆడే గేమ్ అన్నారు. మైండ్ లేనివారికి ఇది అర్థం కాదన్నారు. 5 ఏళ్ల అధికారంలో ఉండి ఒక్క డీఎస్సీ ఇవ్వకుండా నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్నది ఎవరు అని ప్రశ్నించారు. జగనే నిరుద్యోగుల ద్రోహి కాదన్నారు. డీఎస్సీ అడ్డుకోవడానికి 240 కోర్టు కేసులు వేసింది వైసీపీ కాదా, కోర్టు తీర్పులు వారికి చెంపపెట్టుగా మ-రడంతో ఇలాంటి నాటకలు అడుతునరన్నారు. స్పోర్ట్స్ కోటాపై కచ్చితమైన జీవో ఉందన్నారు. 421 పోస్టుల్లో 372 మాత్రమే భర్తీ చేశాం. దురుద్దేశం ఉంటే మిగిలిన 49 కూడా తమ ఇష్టానికి వాడుకునే వాళ్ళ కాదన్నారు. 5 ఏళ్లలో ప్రాజెక్టులను నాశనం చేసింది వైసిపి కాదన్నారు. పోలవరం సహా చంద్రబాబు మొదలు పెట్టిన ప్రతి ప్రాజెక్టును కూటమి ప్రభుత్వమే పూర్తి చేస్తోంది. వాళ్లు ప్రాజెక్టులు పూర్తిచేసి ఉంటే క్రెడిట్ ఇవ్వడానికి మాకేం అభ్యంతరం లేదన్నారు. కానీ చేతగానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికి బురద జల్లుతున్నారని మడ్డిపడ్డారు. టిడ్కో రుణాలు విషయంలో నేను పూర్తిస్థాయిలో రుణామాఫి చేసే స్థాయి నాకు లేదన్నారు. ప్రజల కోసం రుణామాఫి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభత్వల దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. టిడ్కో గృహల యాజమనులు మీ బ్లాక్‌లకు కట్టవలసి ఇఎంఏలను చెల్లించి వత్తిడి లేకుండా చూసుకోవలన్నారు. ఈ సమావేశంలో గ్రంథాలయ చైర్మన్ బేగ్, టిడిపి పట్టణాధ్యక్షుడు పంద్రాజు సాంబయ్య, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నిమ్మగడ్డ సాయి, సయ్యద్ జబీన్, సయ్యద్ గఫార్, జానీషరీఫ్, షేక్ సర్కార్ తదితరులు పాల్గొన్నారు.

## డబ్బా పాలు వద్దు తల్లిపాలే ముద్దు...

- గ్రామ గ్రామాన కొనసాగుతున్న వారోత్సవాలు..






**పెడన,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** నియోజకవర్గంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈనెల ఒకటి నుంచి ఏడో తేదీ వరకు ఈ కార్యక్రమాలను ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఐదవ రోజు బుధవారం నాడు కూడా గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలలో అవగాహన సదస్సులు ర్యాలీలు నిర్వహించారు. ఐసిడిఎస్ సిబ్బందితోపాటు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది కూడా ఈ కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. పెడన మండలం ఎస్ వీ పల్లి గ్రామంలో అంగన్వాడి కార్యకర్త గ్రేస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. పెడన మండలం గౌడ పాలెం జింజేరులో సూపర్వైజర్ వెంకటేశ్వరమ్మ ఆధ్వర్యంలో వారోత్సవాలు నిర్వహించగా కార్యకర్తలు వితలేశ్వరి నాంచారమ్మ తదితరులు పాల్గొన్నారు.ఎస్ ఎన్ బి వి తోట గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో సూపర్వైజర్ విజయ కుమారి తో పాటు అంగన్వాడీ కార్యకర్తలు నాంచారమ్మ శశికళ కూడా పాల్గొన్నారు. పెడన మండలం గురువిందగుంట సచివాలయం పరిధిలోని కవి పురం గ్రామంలో కూడా సూపర్ వైజర్ పిట్ల కల్పవల్లి ఆధ్వర్యంలో వారోత్సవాలను నిర్వహించారు. చిన్నాపురం సెక్టార్ సూపర్వైజర్ కృష్ణకుమారి ఆధ్వర్యంలో భోగి రెడ్డి పల్లి గ్రామంలో ఈ వారోత్సవాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. గూడూరు-1 కేంద్రంలో సూపర్వైజర్ ఉషశ్రీ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాన్ని నిర్వహించారు. అంగన్వాడీ కార్యకర్తలు రెజీనారాణి కస్తూరిబాయి నాగమణి భూలక్ష్మి వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో ఎల్‌నినో ప్రభావిత పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు....

**కృత్తివెన్ను ,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** ఎల్‌నినో ప్రభావిత పంట పొలాలను పరిశీలించిన ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఘంటసాల, డా. పి.వి. సత్యనారాయణ కృష్ణా జిల్లాలో ఎల్‌నినో ప్రభావానికి గురైన పంట పొలాలను సందర్శించి పంటల పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా బంటుమిల్లి మండలం ముంజులూరు గ్రామంలోని వరి పొలాలను సందర్శించి, వర్షాభావ పరిస్థితులు, అధిక ఉష్ణోగ్రతల కారణంగా పంటలపై ఏర్పడిన ప్రభావాన్ని పరిశీలించారు. రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, ప్రస్తుత పరిస్థితుల్లో తీసుకోవాల్సిన యాజమాన్య చర్యలపై శాస్త్రీయ సూచనలు చేశారు.

రైతులు నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవడంతో పాటు, విశ్వవిద్యాలయం మరియు కృషివిజ్ఞాన కేంద్రాలు సూచిస్తున్న ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికలు, సమగ్ర పంట యాజమాన్య పద్ధతులు, పోషకాలు మరియు చీడపీడల సమగ్ర నిర్వహణ చర్యలను పాటించాలని ఉపకులపతి సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ సంచాలకులు డా రామచంద్ర రావు, గుంటూరు ప్రాంతీయ పరిశోధన స్థానం సహా పరిశోధన సంచాలకులు డా.దుర్గా ప్రసాద్ కేవికె అధిపతి డా.సుధా రాణి, కృష్ణా జిల్లా వ్యవసాయ అధికారి జ్యోతి రమణి కే.వీ.కే శాస్త్రవేత్తలు మచిలీపట్టణం ఘంటసాల పరిశోధన స్థానం అధిపతులు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్.రమాదేవి మండల వ్యవసాయ అధికారిని నూరిన్నిసా అడ్వాన్స్ పోస్ట్ గ్రాడ్యుయేట్ సెంటర్ అధ్యాపకురాలు డా. రత్న కుమారి గ్రామ వ్యవసాయ సహాయకులు అఖిల్ రామరాజు మరియు రైతులు పాల్గొన్నారు....




## మండలంలో టిడిపికి కొత్త ఊపు..

### ముందుండి నడిపిస్తున్న మండల అధ్యక్షుడు చింతల వెంకట సీతారామయ్య



**పెనుగంచిప్రోలు,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలంలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమానికి అపూర్వ స్పందన లభిస్తోంది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో పెనుగంచిప్రోలు మండల టిడిపి అధ్యక్షుడు చింతల వెంకట సీతారామయ్య అసాధారణ నాయకత్వాన్ని ప్రదర్శిస్తూ పార్టీ శ్రేణులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. అధికార పదవిని కేవలం హోదాగా కాకుండా బాధ్యతగా భావిస్తూ, ప్రతి గ్రామం -- ప్రతి వీధి -- ప్రతి ఇంటిని స్వయంగా సందర్శిస్తూ పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించడం విశేషం. కార్యకర్తలతో భుజం భుజం కలిపి పనిచేస్తూ, పార్టీ బలోపేతమే తన లక్ష్యమని చేతల్లో చూపిస్తున్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే కాదు,ప్రజల మధ్య ఎల్లప్పుడూ ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవడం, పార్టీ కార్యకర్తలకు నిరంతరం దిశానిర్దేశం చేయడం, యువతలో ఉత్సాహాన్ని నింపడం ద్వారా చింతల వెంకట సీతారామయ్య మండలంలో బలమైన నాయకుడిగా గుర్తింపు పొందుతున్నారు. నాయకుడు అంటే ఆదేశాలు ఇచ్చేవాడు కాదు. కార్యకర్తలతో కలిసి అడుగులు వేసేవాడు అనే మాటకు నిదర్శనంగా నిలుస్తూ ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారు. ఆయన సేవా తపన, అంకితభావం, క్రమశిక్షణను చూసి పార్టీ శ్రేణులు మాత్రమే కాదు, స్థానిక ప్రజలు కూడా ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రతి ఇంటా తెలుగుదేశం. ప్రతి హృదయంలో తెలుగుదేశం.. అనే సంకల్పంతో చింతల వెంకట సీతారామయ్య చేస్తున్న కృషి పెనుగంచిప్రోలు మండలంలో తెలుగుదేశం పార్టీ కి మరింత బలాన్ని చేకూరుస్తోందని కార్యకర్తలు పేర్కొంటున్నారు. ఆయన నాయకత్వంలో మండలంలో పార్టీ మరింత శక్తివంతంగా ముందుకు సాగుతుందనే విశ్వాసాన్ని వారు వ్యక్తం చేస్తున్నారు....

## పోలీస్ అధికారుల సౌజన్యంతో గిద్దలూరు హై స్కూల్ ప్లస్ లో మొక్కలు నాటే కార్యక్రమం.

**గిద్దలూరు, ఆగష్టు 5 (వార్తాప్రభ) :** స్థానిక గిద్దలూరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ ఆవరణలో గిద్దలూరు సబ్ ఇన్స్పెక్టర్ అంకమ్మరావు ఆధ్వర్యంలో 50 మొక్కలను కళాశాల ప్రిన్సిపాల్ సిద్దేశ్వర శర్మకు అందించగా వాటిని ఎన్.సి.సి అధికారి పిచ్చయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి తన క్యాడెట్లతో పాఠశాల ఆవం-ణలో నాటించడం జరిగింది. ఈ సందర్భంగా అంకమ్మ రావు మాట్లాడుతూ పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టామని తెలియజేశారు. ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి సంరక్షించాలని సూచించారు. అనంతరం ఇంటర్ చదువుతున్న విద్యార్థినిలకు కౌన్సిలింగ్ మరియు మార్గదర్శకత్వం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బాల గురవయ్య, శ్రీరామి రెడ్డి,సగీర్, రాజేంద్రప్రసాద్, శోభారాణి, వెంకాయమ్మ, మరియంబీబీ, పీరయ్య, స్వామి కుమార్, విజయరాజు తదితరులు పాల్గొని ఇన్స్పెక్టర్ను సన్మానించడం జరిగింది. కళాశాల ఆవరణలో మొక్కలు నాటించడానికి సహకరించిన పోలీసు ఉన్నతాధికారులకు ప్రిన్సిపాల్ సిద్దేశ్వర శర్మ ధన్యవాదాలు తెలిపారు




## నాయిబ్రాహ్మణులలో భవిష్యత్తులో సముచిత స్థానం..

### -పామర్రు మాజీ ఎమ్మెల్యే అనిల్ కుమార్



**గుడివాడ,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** నాయి బ్రాహ్మణులకు భవిష్యత్తులో సముచిత స్థానం ఉంటుందని పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. వైఎస్ఆర్సిపి జిల్లా నాయి బ్రాహ్మణ విభాగం అధ్యక్షులు రావులకొల్లు వెంకట మల్లేశ్వరరావు తదితరులు మాజీ ఎమ్మెల్యే అనిల్‌ను పామర్రు కార్యాలయం నందు కలిసినారు. నాయి బ్రాహ్మణ సమస్యలు మాజీ ఎమ్మెల్యేకి వివరించారు. రాబోయే స్థానిక సంస్థల్లో తమ వర్గానికి ప్రాధాన్యత కల్పించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ నాయిబ్రాహ్మణులకు రాజకీయంగా ప్రముఖ స్థానం కల్పిస్తామని చెప్పారు. వచ్చే 20 29 ఎన్నికల్లో వైస్సార్సీపీ అధికారంలో తీసుకురావడం కోసం అందరం కలిసి కృషి చేద్దామని వారితో ఆయన పేర్కొన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కైలా అనిల్ కుమార్ జిల్లా నాయి బ్రాహ్మణ విభాగం అధ్యక్షులు రావుకొల్లు వెంకట మల్లేశ్వర రావుని ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కైలే అనీల్ కుమార్ ను నాయి బ్రాహ్మణ నాయకులు సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రావులకొల్లు వెంకట మల్లేశ్వరరావు, బైవరపు దుర్గాప్రసాద్, ప్రాకర్ల సాంబశివరావు, కోరుమిల్లి నాగ మురళి, కలవగుంట శ్రీనివాసరావు, డాక్టర్ శ్రీనివాస్, గుడివాడ, పామర్రు తదితర ప్రాంతాల నాయిబ్రాహ్మణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో అప్రమత్తతే లక్ష్యంగా.. అగ్ని భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు

### - గుడివాడ అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో మాక్‌డ్రిల్‌లు..



**గుడివాడ,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** విద్యార్థులు అత్యవసర పరిస్థితుల్లో ధైర్యంగా, సమయస్ఫూర్తితో స్పందించి తమతో పాటు ఇతరుల ప్రాణాలను సైతం రక్షించేలా తీర్చిదిద్దే లక్ష్యంతో గుడివాడ అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం నాలుగు ప్రైవేట్ పాఠశాలల్లో అగ్ని భద్రత అవగాహన కార్యక్రమాలు, మాక్‌డ్రిల్‌లు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలు FR. Bianchi English Medium & Telugu Medium High School, Triveni E.M. High School, Shining Star Primary & High School, Montessori High School, గుడివాడలలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులకు అగ్నిప్రమాదాలకు దారితీసే కారణాలు, వాటిని నివారించే మార్గాలు, విద్యుత్ భద్రత, గ్యాస్ లీకేజీ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర నిష్క్రమణ విధానాలపై సమగ్ర అవగాహన కల్పించారు. అగ్నిమాపక శాఖ అధికారులు ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ వినియోగం, ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్ అగ్నిప్రమాద నియంత్రణ, ప్రథమ చికిత్స, గాయపడిన వారిని సురక్షితంగా తరలించే పద్ధతులు, జీవరక్షక పరికరాల వినియోగం తదితర అంశాలను ప్రత్యక్షంగా ప్రదర్శిస్తూ మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని అగ్ని భద్రతకు సంబంధించిన పలు సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## జి.కొండూరు గ్రామంలో పొలం పిలుస్తోంది




**జి.కొండూరు,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** జి.కొండూరు మండలంలోని కొండూరు గ్రామంలో మండల వ్యవసాయ అధికారి కె.సిహెచ్. సూరి బాబు ఆధ్వర్యంలో పొలం పిలుస్తోశీది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు అందరూ కూడా పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని వ్యవసాయ అధికారి సూచించారు. రైతులు అందరూ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద పంటకు ఇన్సూరెన్స్ చేయించు కోవాలని రైతులకు వివరించారు.ఈ నెల అనగా ఆగస్టు 15, 2026 తేదీ లోపల ఇన్స్యూరెన్స్ చేయించు కోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి సహాయ వ్యవసాయ సంచాలకులు మోనిషా (డీటీసీ డీ ఆర్ సి )హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె రైతులకు పలు సూచనలు సలహాలు అందించారు.ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీశైలం జలాశయంలో 119 టీఎంసీల నీరు ఉందన్న నిమ్మల

**అమరావతి,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** రాయలసీమ ప్రాంత తాగునీటి అవసరాలను తీర్చేందుకు శ్రీశైలం రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేసినట్లు ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఎల్‌నినో పరిస్థితులను అధిగమించేందుకు రాబోయే 2027 జూన్ వరకు శ్రీశైలం జలాలను ప్రధానంగా తాగునీటి అవసరాలకే భద్రపరచాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం శ్రీశైలంలో 119 టీఎంసీల నీరు నిల్వ ఉందని, రాబోయే పది రోజుల్లో మరో 100 టీఎంసీల మేర వరద నీరు వచ్చి చేరే అవకాశం ఉందని అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు. కృష్ణా జలాల్లో రాష్ట్రానికి ఉన్న 63 శాతం వాటాలో మొదటి ప్రాధాన్యత ప్రజల తాగునీటికే ఇస్తున్నామని స్పష్టం చేశారు. హంద్రీనీవా పరిధిలోని జలాశయాల తాగునీటికి 13 టీఎంసీలు, పోతిరెడ్డిపాడు పరిధిలోని రిజర్వాయర్లకు 10 టీఎంసీల నీటిని రేపటి నుంచి విడుదల చేయనున్నట్లు మంత్రి తెలిపారు. అలాగే అంతర్రాష్ట్ర ఒప్పందంలో భాగంగా తెలుగుగంగ ప్రాజెక్టు ద్వారా చెన్నై తాగునీటి అవసరాలకు 10 టీఎంసీలు, నాగార్జున సాగర్ కుడి, ఎడమ కాలువల పరిధిలో తాగునీటి కోసమై 32 టీఎంసీలు అవసరమవుతాయని చెప్పారు.

# వెలగలేరు గ్రామంలో పడకేసిన పారిశుధ్యం

## డ్రైనేజీ సమస్యకు శాశ్వతంగా పరిష్కారం చూపించాలని ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్న కాలనీల వాసులు

- గ్రామస్తులను పట్టిపీడిస్తున్న డ్రైనేజీ సమస్య
- దోమల తాకిడి ఎక్కువైందని గ్రామస్తులు ఆవేదన
- అభివృద్ధికి ఆమడదూరంలో వెలగలేరు ఎస్సీ కాలనీ, కొల్లేటి గూడెం గ్రామం
- ఎక్కడి మురుగు అక్కడే....నడిచేందుకు వీలులేని సిసి రోడ్లు
- డ్రైనేజీ సమస్య లను పట్టించుకోని గ్రామ పంచాయతీ అధికారులు
- పంచాయితీ కార్యదర్శి ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తారో కూడా తెలియదంటున్న గ్రామస్తులు
- గ్రామ సమస్యలపై దృష్టి సారించని గ్రామ ప్రత్యేక అధికారి
- జిల్లా పంచాయితీ అధికారులైన పట్టించుకోవా లంటున్న వెలగలేరు గ్రామస్తులు



స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ పథం అంటూ అధికారులు ఆర్భాటంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలు,ర్యాలీలు కేవలం ప్రచారానికే పరిమితమ వుతున్నాయి.కొన్ని గ్రామాలలోని కాలనీలలో పారిశుధ్య సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉంది.ఈ కాలనీలలో డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో పారిశుధ్య సమస్యతో కాలనీవాసులు సతమత మవుతున్నారు.గ్రామ పంచాయితీలో డబ్బులు లేవని, పెట్టిన బిల్లులే నెలల తరబడి రావడం లేదని,డబ్బులు లేకుండా పనులు ఎలా చేయాల ని, ఇప్పటికే అప్పుల పాలయ్యామని గ్రామ పంచాయితీ కార్యదర్శులు గగ్గోలు పెడుతున్నా రు.ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలం, వెలగలేరు గ్రామంలో పారిశుధ్యం పూర్తిగా పడకన పడింది.ఇక్కడ ఎంతో కాలంగా డ్రైనేజీ సమస్య గ్రామస్తులను పట్టిపీడిస్తోంది.అభివృద్ధికి ఆమడదూరంలో వెలగలేరు ఎస్సీ కాలనీ, కొల్లేటి గూడెం గ్రామం ఉన్నాయి.

వివరాలలోకెళితే......



**జి.కొండూరు,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** మండలంలోని వెలగలేరు గ్రామం లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉందని గ్రామస్తు లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఏ వీధికి వెళ్ళి చూసినా డ్రైనేజీలు చెత్తా చెదారంతో నిండిపోయి కంపు కొడుతున్నాయి.ఏ డ్రైనేజీ లో చూసినా పిచ్చి మొక్కలు, పచ్చ గడ్డి ఏపుగా పెరిగింది.ఎక్కడి మురుగు అక్కడే.దీంతో దోమల సంతతి విపరీతంగా పెరిగింది.కాలువల్లో మురుగు సిసి రోడ్లపైకి వచ్చి నడిచేందుకు వీలు లేకుండా ఉన్నాయి.ముఖ్యంగా ఈ సమస్యలు వెలగలేరు ఎస్సీ కాలనీ, శివారు గ్రామం కొల్లేటి గూడెంలో తాండవిస్తున్నాయి.గత రెండు సంవత్సరాలుగా గ్రామంలో డ్రైనేజిలలో పూడిక తీయించడం గాని, దోమల నివారణ మందు పిచికారీ చేసిన దాఖలా లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.డ్రైనేజీలలో నిల్వవున్న మురుగు నీటిపై దోమల నివారణ మందు (ఎడెట్)ను పిచికారి చేయడం కానీ, క్లోరిన్ కలిగిన బ్లీచింగ్ ను వేదజల్లిన పాపాణ పోలేదని గ్రామస్తులు గగ్గోలు పెడుతున్నారు.ఏ వీధిలో చూసినా డ్రైనేజీ మురుగునీరు రోడ్లపైనే రోజుల తరబడి ఉంటున్నాయని వెలగలేరు ఎస్సీ కాలనీవాసులు, కొల్లేటి గూడెం గ్రామస్తులు వాపోతున్నారు.

**పెద్ద గ్రామ మైనా ఒకటే సచివాలయం :** గ్రామంలో కేవలం ఓటర్లే సుమారు 4500 లకు పైగా ఉన్నారు.హౌస్ వోల్డ్ మ్యాపింగ్ అయితే 2000 ఉన్నాయి.ఇంత పెద్ద గ్రామానికి ఒకటే స్వర్ణ సచివాలయం ఉంది.ఉన్న ఒక్క స్వర్ణ సచివాలయంలో ముగ్గురు ఉద్యోగులు మాత్రమే కనిపిస్తారని గ్రామస్తులు అంటున్నారు. వీఆర్వో అయితే అందుబాటులో ఉండటం లేదంటున్నారు.ఇంత పెద్ద గ్రామానికి రెండో స్వర్ణ సచివాలయం కావాలని గ్రామస్తులు అడుగుతు న్నారు.

**కార్యదర్శి ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తారో తెలియదు :** మరోవైపు కార్యదర్శి ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తారో కూడా తెలియదని గ్రామస్తులు చెబుతున్నారు. గ్రామంలో అక్కడక్కడా వీధి లైట్లు వెలగటం లేదని, మూడు నెలలుగా బ్లీచింగ్ కూడా కొనడం లేదని ఎందుకో ఏమిటో కూడా తెలియదని పంచాయితీలో పనిచేసే సిబ్బంది అంటున్నారు.మరోవైపు గ్రామంలో అస్తవ్యస్తంగా ఉన్న పారిశుధ్య సమస్యపై గ్రామ ప్రత్యేక అధికారి కూడా దృష్టి పెట్టడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు.జిల్లా పంచాయితీ అధికారులైనా పట్టించుకోవాలని వెలగలేరు ఎస్సీ కాలనీవాసు లు , కొల్లేటి గూడెం గ్రామ ప్రజలు కోరుతున్నారు.





### దోమల ఉధృతి తట్టుకోలేక డ్రైనేజిలో పెరిగిన గడ్డిని నేనే పీకేస్తున్నాను :మరియమ్మ,వెలగలేరు.




కాలువల్లో పూడిక తీసి ఎన్నాళ్ళు అవుతుందో....! చెత్తాచెదారం పేరుకుపోయి కంపు కొడుతున్నాయి.పిచ్చి మొక్కలు పచ్చగడ్డి ఏపుగా పెరిగడంతో దోమలు దండ యాత్ర చేస్తు న్నాయి.దోమలు తాకిడి తట్టుకోలేక డ్రైనేజీల్లో ఏపుగా పెరిగిన పచ్చ గడ్డిని నేనే పీకేస్తున్నాను. డ్రైనేజీ నుంచి వచ్చే దుర్వాసనను భరించలేక పోతున్నాము.డ్రైనేజీలు శుభ్రం చేయించండయ్యా..

### ఎన్నిసార్లు చెప్పినా...డ్రైనేజీ సమస్య పరిష్కరించడం లేదు: నిర్మల, వెలగలేరు




గ్రామ పంచాయతీ వారికి ఎన్ని సార్లు చెప్పినా డ్రైనేజీ సమస్య పరిష్కరించడం లేదు. చెత్తచెదారంతో డ్రైనేజిలు పూర్తిగా పూడిపో యాయి. డ్రైనేజీ లో పేరుకుపోయిన మురుగు కంపు కొడుతోంది.ఎవరూ పట్టించుకోవడంలేదు.

### డ్రైనేజీ వ్యవస్థ బాగోలేదు...వర్షం వస్తే రోడ్లన్నీ జలమయం:ప్రదీప్, కిరణ్ -కొల్లేటి గూడెం




డ్రైనేజీ వ్యవస్థ అస్సలు బాగోలేదు.వర్షం పడితే సిసి రోడ్లపైనే వర్షపు నీరు రోజుల తరబడి నిల్వ ఉంటున్నాయి.దోమలు ఎక్కువగా ఉన్నాయి.కొల్లేటిగూడెంలో చెత్త సేకరణ కూడా సరిగా జరగడం లేదు. చెత్త తీసుకు వెళ్ళడానికి నెలకొకసారి వస్తున్నారు. ఇదేనా స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర అంటే.....!

# జూట్ మిల్లు కార్మికుల నిరుద్యోగ భృతిని విడుదల చేయండి

- పార్లమెంట్ లో ఎంపీ పుట్టా మహేష్ కుమార్.
- ఏలూరులో శ్రీ కృష్ణ జూట్ మిల్లు కార్మికుల సమస్యను పార్లమెంట్ లో ప్రస్తావించిన ఎంపీ.
- దాదాపు 4,000 మంది కార్మికులు ఉద్యోగాలు కోల్పోయి పడుతున్న దుస్థితిని ప్రభుత్వం దృష్టికి తెచ్చిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్
- ఈఎస్ఐ ప్రధాన కార్యాలయంలో పెండింగ్ లో ఉన్న క్లెయిమ్ లను పరిష్కరించాలని కోరిన ఎంపీ.



**డిల్లీ/ఏలూరు,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** ఏలూరులో శాశ్వతంగా మూసివేయబడిన శ్రీ కృష్ణ జూట్ మిల్లు మరియు కొత్తూరులోని కృష్ణ హెసియన్స్‌కు చెందిన సుమారు 4,000 మంది కార్మికులు ఉద్యోగాలు కోల్పోయి పడుతున్న దుస్థితిని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ బుధవారం లోక్ సభలో కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. రూల్ 377 కింద ఈ సమస్యను సభలో ప్రస్తావించిన ఎంపీ , 1948 ఈఎస్ఐ చట్టంలోని "అటల్ బీమిత్ వ్యక్తి కళ్యాణ్ యోజన" కింద కార్మికులు నిరుద్యోగ భృతికి అర్హులని స్పష్టం చేస్తూ, ఇప్పటివరకు కొత్తూరు మిల్లుకు చెందిన 200 మంది కార్మికులు మాత్రమే ఈ ప్రయోజనాన్ని పొందారనీ, మిగిలిన కేసులన్నీ పెండింగ్ లోనే ఉండిపోయాయని తెలిపారు. ఏలూరులోని శ్రీ కృష్ణ జూట్ మిల్లు 03.03.2022న పనిచేయడం ఆపివేసినప్పటికీ, కార్మికులను కొత్తూరు యూనిట్‌కు బదిలీ చేశారు, అది కూడా ఆ తర్వాత మూసివేయబడింది. 22.06.2023న తుది పరిష్కార ఒప్పందం కుదిరిన తర్వాత, కార్మికులు ప్రయోజనాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. అందువల్ల, దీనిని ఒక ప్రత్యేక కేసుగా పరిగణించి, అర్హత కోసం పరిష్కార ఒప్పంద తేదీని పరిగణనలోకి తీసుకుని, ప్రభావిత ఏలూరు కార్మికులకు నిరుద్యోగ భృతిని మరింత ఆలస్యం లేకుండా త్వరితగతిన విడుదల చేసేవిధంగా ఈఎస్ఐ అధికారులను ఆదేశించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు.

# 21వ డివిజన్‌లో తెలుగు దేశం పార్టీ ఇంటింటికి కార్యక్రమం పాల్గొన్న ఎమ్మెల్యే గద్దె రామమోహన్



**విజయవాడ (కృష్ణ లంక),ఆగష్టు 5 (వార్తాప్రభ) :** తెలుగు దేశం పార్టీ ఇంటింటికి కార్యక్రమం పండుగ వాతావరణం లో జరుగుతోందని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ మోహన్ చెప్పారు. బుధవారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని కృష్ణలంక 21వ డివిజన్ లో టిడీపీ ఇంటికికి కార్యక్రమం జరిగింది. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ముఖ్య అతిధిగా పాల్గొని ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వ హయాం లో చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ టీడీపీ ఇంటింటికి కార్యక్రమం పండుగ వాతావరణంలో జరుగుతుందన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని అధికారం లోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమం లో భాగంగా ఇళ్ళకు వెళ్ళినప్పుడు ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని చెప్పారు. తల్లికి వందనం పథకంలో భాగంగా చదువుకుంటున్న ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలో రూ.15 వేలు జమ చేశామని, స్త్రీ శక్తి పథకంలో భాగంగా మహిళలకు రాష్ట్రం మొత్తం ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే సౌకర్యాన్ని కల్పించామన్నారు. రూపాయి ఖర్చు లేకుండా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నామని తమకు చాలా సంతోషంగా ఉందని మహిళలు వచ్చి తమకు చెబుతున్నారని తెలిపారు. ఈ పథకం వల్ల మహిళలు వారికి నచ్చిన దేవాలయానికి వెళ్ళి దర్శించుకుంటున్నారని చెప్పారు. దూర ప్రాంతాల్లో ఉన్న బంధువులను కూడా స్వయంగా వెళ్ళి చూడటానికి మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నారని చెప్పారు. నిధులు సమకూర్చుకున్న వెంటనే ప్రతి మహిళకు నెల రూ.1500 ఇచ్చే పథకాన్ని అమలు చేస్తామని చెప్పారు. కూటమిలో భాగస్వాములం కావడం వల్ల కేంద్రం నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి అత్యధికంగా నిధులు జమవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో గౌరిపర్తి నామేశ్వరరావు, కోర్ర అప్పన్న, గల్లా శ్రీను, పెద్ది అన్నారావు, కేశనం భవన్నారాయణ, గుండు శ్రీను, కొడాలి సాయిబాబా, పులమోలు లక్ష్మి, మండల మల్లేష్, తాడ్వాయి సత్యనారాయణ, వేములపల్లి భవానీ, గద్దె రమేష్, కోడూరు పవన్, తెంటు రాజేష్, నడికొప్పుల రవి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

## ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు వినతిపత్రం





**గన్నవరం,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** గన్నవరం నియోజకవర్గంలో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ గన్నవరం జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు అట్లూరి రాజశేఖర్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల బృందం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు వినతిపత్రం అందజేసింది. మంగళవారం రాత్రి గన్నవరంలో ఎమ్మెల్యే ను కలిసి తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా అట్లూరి రాజశేఖర్ మాట్లాడుతూ, గన్నవరం నియోజకవర్గంలోని మూడు మండలాల్లో సుమారు 80 మంది జర్నలిస్టులు వివిధ పత్రికలు, టెలివిజన్ చానళ్లలో పనిచేస్తున్నారని తెలిపారు. వారిలో అధిక శాతం మంది సొంత ఇళ్ల స్థలాలు లేక అద్దె ఇళ్లలో నివసిస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గ పరిధిలో పనిచేస్తున్న ప్రతి జర్నలిస్టుకు ఐదు సెంట్ల చొప్పున ఇళ్ల స్థలం కేటాయించాలని, అలాగే నియోజకవర్గ కేంద్రం గన్నవరంలో ప్రెస్ క్లబ్ భవనం నిర్మాణానికి అనువైన స్థలాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రానికి స్పందించిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఇళ్ల స్థలాల మంజూరుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గన్నవరంలో ప్రెస్ క్లబ్ భవనం నిర్మాణానికి అనువైన స్థలాన్ని గుర్తించాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. సాధ్యమైనంత త్వరలో ప్రెస్ క్లబ్‌కు భూమి కేటాయించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

# మల్లంపూడి గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు...



**కృత్తివెన్ను,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా బంటుమిల్లి మండలం మల్లంపూడి అంగన్వాడి 2 కేంద్రంలో బుధవారం సిడిపిఓ సముద్ర వేణి ఆదేశానుసారం ఏ ఎన్ ఎం సంతోషం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఏఎన్ఎం మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డకు కు తల్లిపాలు ఇవ్వడం వలన వ్యాధి నిరోధక శక్తి పెరిగి పిల్లల ఎదుగుదల బాగుంటుందని, ఆరు నెలల వరకు తల్లిపాలను మాత్రమే ఇవ్వాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి జోష్ణ మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత గురించి బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆహారపు అలవాట్ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సంతోషమ్మ, పంచాయతీ కార్యదర్శి జోష్ణ అంగన్వాడీ టీచర్స్ పి ఏ ఎస్ వాణి, కృష్ణకుమారి శ్రీదేవి నాగదుర్గ మరియు గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు...

# అతి తక్కువ ఫీజుతో జర్నలిజం లో డిప్లొమా కోర్సు

## ---సి ఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ బాబు వెల్లడి



**విజయవాడ,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** అతి తక్కువ ఫీజు తో "జర్నలిజం లో డిప్లొమా కోర్సు" చేసే మంచి అవకాశాన్ని సి.ఆర్. మీడియా అకాడమీ అందిస్తోందని చైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కోర్సు ప్రత్యేకంగా వర్కింగ్ జర్నలిస్టులకోసం ఉద్దేశించినదైనా,, జర్నలి జం వృత్తిలో అభిరుచి కలిగిన డిగ్రీ ఉత్తీర్ణులైన సాధారణ అభ్యర్థులు కూడా ఈ డిప్లమా కోర్సుకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని ఆప్రకటలో ఆయన తెలిపారు. జర్నలిజంలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పే లక్ష్యాలకు అనుగుణంగా ఈ కోర్సును రూపొందించామన్నారు జర్నలిస్టులకు వృత్తిపరమైన విద్యార్హత ఉంటే మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ జర్నలిజం & మాస్ కమ్యూనికేషన్స్ ప్రొఫెసర్, ప్రస్తుత ఒంగోలు ఆంధ్ర కేసరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ అయి-ౠన ప్రొ. డి.వి.ఆర్.మూర్తి ఆధ్వర్యంలోని వివిధ యూనివర్సిటీల జర్నలిజం డిపార్టుమెంట్ ప్రొఫెసర్ లతో కూడిన "బోర్డు ఆఫ్ స్టడీస్" ఈ డిప్లొమా కోర్సును రూపొందించిందని ఆయన తెలిపారు. ఎలెక్ట్రానిక్, సోషల్ మీడియా ల న్యూస్ చానెళ్లకు, పత్రికలకు ఉన్నత ప్రమాణాలతో పనిచేయ గలిగిన సామర్థ్యం ఈ కోర్సును నేర్చుకోవడంద్వారా అభ్యర్థులు పొందగలరన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ జర్నలిజం ఒ మాస్ కమ్యూనికేషన్స్ విభాగం రిటైర్డ్ హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంటు ప్రొఫెసర్ పి. బాబీ వర్ధన్ "కోర్సు డైరెక్టర్ గా వ్యవహరిస్తారన్నారు. అదే విధంగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం ఒ మాస్ కమ్యూనికేషన్స్ విభాగం హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంటు ప్రొ. కె. జోతిర్మయి యూనివర్సిటీ తరపున కోఆర్డినేటర్ గా వ్యవహరిస్తారన్నారు. ఈ కోర్సు కాల వ్యవధి 6 నెలలని ఆయన తెలిపారు. ఎంపిక చేసిన రిటైర్డ్ అధ్యాపకులు, సీనియర్ జర్నలిస్టులు చే ;క్లాసులు నిర్వహిస్తామన్నారు. ప్రతి రోజు సోమవారం నుంచి శుక్రవారం వరకు ఉదయం గం. 8 నుంచి 9 వరకు, 9 నుంచి 10 వరకు రెండు క్లాసులు జరుగుతాయన్నారు. ఆన్ లైన్ (కరెస్పాండెన్సు) విధానంలో ఈ క్లాసులు నిర్వహిస్తామన్నారు. కోర్సు పూర్తి అవుతున్న సమయంలో ప్రతి అభ్యర్థి కోర్సు డైరెక్టర్ ఆధ్వర్యంలో అస్సైన్ మెంట్స్ రాయాల్సి ఉంటుందని తెలిపారు. పరీక్షల్లో అభ్యర్థులు పొందిన మార్కులకు అస్సైన్మెంట్ మార్కులు కలిపి తుది ఫలితాలను ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వెల్లడిస్తుం దన్నారు. ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు నాగార్జున యూనివర్సిటీ డిప్లొమా సర్టిఫికెట్ జారీ చేస్తుందన్నారు. ఇందుకోసం మీడియా అకాడమీ, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ లు ఒక ఒప్పందం కుదుర్చుకున్నాయన్నారు. వర్కింగ్ జర్నలిస్టులు డౌన్ లోడ్ చేసుకున్న దరఖాస్తు లో తమ వివరాలు నింపి ఇంటర్ మీడియట్ సర్టిఫికెట్, అక్రిడిటేషన్ కార్డు లేదా ఐ.డి.కార్డు లేదా సర్వీసు ధ్రువీకరణ పత్రం జెరాక్స్ కాపీ లను సెక్రెటరీ, సి.ఆర్. మీడియా అకాడమీ పేరున తీసిన రూ..2000/- డిమాండ్ డ్రాఫ్ట్ ను జతపరచి అప్లికేషనలను పంపుకోవాలని ఆయన సూచించారు. జర్నలిజం పై అభిరుచి కలిగిన ఇతర అభ్యర్థులు దరఖాస్తు తో డిగ్రీ సర్టిఫికెట్, సెక్రెటరీ సి.ఆర్.మీడియా అకాడమీ పేరున తీసిన రూ..2500/- డిమాండ్ డ్రాఫ్ట్ ను జతపరచి పంపుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకునేందుకు అభ్యర్థులు https://drive.google.com/file/d/1ajW2Oaw5pKw-E9zCG1IVRDMNTsmO_tBK/view?uspRsharing లింక్ ను క్లిక్ చేసి దరఖాస్తును డౌన్ లోడ్ చేసుకోవాలన్నారు. ఇతర వివరాలు కూడా ఈ లింక్ లో పొందుపరచామన్నారు. దరఖాస్తులను దిగువ చిరునామాకు పంపుకోవాల్సిందిగా ఆయన పేర్కొన్నారు. సెక్రెటరీ, ఆంధ్ర ప్రదేశ్ సి.ఆర్. మీడియా అకాడమీ, 40-6/4-8, 4 వ అంతస్తు, రెవెన్యూ కాలనీ, మొగల్రాజపురం, విజయవాడ. 520 010; దరఖాస్తులు పంపేందుకు చివరి తేదీ ఈ నెల (ఆగస్టు) 20 వ తేదీ అని ఆయన తెలిపారు., సెప్టెంబర్ మొదటివారం నుంచి క్లాసులు ప్రారంభ మౌతాయన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188